వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

కడప సోమవారం 27 నవంబర్ 2023



## రాజంపేటలో అంగరంగ వైభవంగా

# కార్తీకపౌర్ణమి దీపోత్సవం

### జ్వాలా తోరణాలతో శివాలయాలకు కార్తీక శోభ

**అత్తిరాలలో గంగా హారతి**

రాజంపేట అర్బన్, నవంబరు 26 ప్రభాతవార్త

కార్తీకమాసంలో శివునికి అత్యంత ప్రీతిపాత్రమైన కార్తీకపౌర్ణమి వేడుకలు ఆదివారం రాజంపేట ప్రాంతంలో అంగరంగ వైభవంగా జరిగాయి. దక్షిణభారతదేశంలోనే ప్రసిద్ధి చెందిన అత్తిరాల త్రేతేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేకంగా కార్తీకపౌర్ణమి వేడుకలు, గిరిప్రదర్శన కార్యక్రమం జరిగింది. బాహుదానదిలో గంగాహారతికి భక్తులు పోటెత్తారు. అత్తిరాల గుట్టపై కార్తీక దీపాన్ని వెలిగించారు. జిల్లాలోనే ప్రసిద్ధి చెందిన జాతీయ రహదారిపై వెలసిన గుండ్లూరు అగస్తీశ్వరస్వామి ఆలయానికి భక్తులు వేలాదిగా పోటెత్తారు. శివలింగానికి ప్రత్యేక అలంకరణ చేశారు. జ్వాలాతోరణం వెలిగించారు. రాజంపేట పట్టణంలోని శివాలయం, మన్నూరు శివాలయంలో కార్తీక దీపాలతో మహిళలు పెద్దఎత్తున తరలివచ్చారు. రెండు శివాలయాల్లో కార్తీక పౌర్ణమి వేడుకలు ఘనంగా జరిగాయి. జ్వాలాతోరణం వేడుకలు చూసేందుకు భక్తులు పెద్దఎత్తున తరలివచ్చారు. మందపల్లె శివాలయంలో వైభవంగా కార్తీకపౌర్ణమి వేడుకలు జరిగాయి. అయ్యప్ప ఆలయంలో కార్తీక దీపాలను భక్తులు వెలిగించారు.

## హక్కులను కాపాడే రాజ్యాంగాన్ని కాపాడుకుందాం

### - రాయచోటి 5వ అదనపు జిల్లా జడ్జీ కృష్ణన్ కుట్టి

రాయచోటి రూరల్, నవంబరు 26, ప్రభాతవార్త: భారతదేశంలోని సర్వజనుల హక్కులను కాపాడే విధంగా ఉన్న భారత రాజ్యాంగాన్ని గౌరవించి కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని రాయచోటి 5వ అదనపు జిల్లా జడ్జీ కృష్ణన్ కుట్టి అన్నారు. నవంబరు 26న భారత రాజ్యాంగం ముసాయిదాను ఆమోదించిన రోజును పురస్కరించుకొని రాయచోటి మున్సిపల్ కార్యాలయం ఆవరణలో మున్సిపల్ కార్మికులతో ఏర్పాటు చేసిన న్యాయ విజ్ఞాన సదస్సులో భాగంగా ఆదివారం ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో రాయచోటి మున్సిపాలిటీ కూలీల యజమానులు సురేంద్రబాబు, శ్రీరాములు, మున్సిపల్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



## రూ.40లక్షలు కొట్టు..

# టీచర్ పోస్టు పట్టు..?



- ఎయిడెడ్ పాఠశాలలో బేరసారాలు..!
- టీచర్ పోస్టులకు టెట్ మెలిక
- అయోమయంలో ఉపాధ్యాయులు..
- కోర్టును ఆశ్రయించనున్న

రాజంపేట, నవంబరు 26, ప్రభాతవార్త: ఎయిడెడ్ పాఠశాలలో టీచర్ పోస్టుల భర్తీ కోసం బేర సారాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. ఒక్కొక్క పోస్టుకు రూ.40లక్షలు కొట్టు.. పోస్టు పట్టు అన్నట్లు పాఠశాలలో కరస్పాండెంట్లు రేటు ఖరారు చేసి ఎంతో కాలం నుంచి స్కూళ్లలో పనిచేస్తున్న నిరుద్యోగ, ఉపాధ్యాయయుల మధ్య పోటీలు పెట్టినట్లు తెలుస్తోంది. దీంతో ఆ ఉపాధ్యాయులు అయోమయంలో పడ్డట్లు సమాచారం. పని చేసే ఉపాధ్యాయులు, ఇతర నాన్ టీచింగ్ స్టాఫ్ ఎక్కువగా ఉంటే ఆ పాఠశాలలకు పోస్టులు అతి తక్కువగా మంజూరు చేసినట్లు తెలిసింది. దీంతో కరస్పాండెంట్లకు ఖంగు తతిన్నట్లు తెలుస్తోంది. దీనికి తోడు మూలిగే నక్కపై తాటిపండు పడ్డ చందంగా ప్రభుత్వం కొత్తరకం జీవోలు విడుదల చేసింది. టీటీసీ, బీఈడీ పట్టాలు పొందినా టెట్ కచ్చితంగా పాస్ అయి ఉంటేనే టీచర్ పోస్టుకు అర్హులని ఉద్యోగాలు లేక ఎయిడెడ్ పాఠశాలల్లో పని చేసే నిరుద్యోగ ఉపాధ్యాయులపై పెద్ద గుండు వేసినట్లు తెలుస్తోంది. ఈ జీవోను నిర్ధిష్టంగా అమలు చేస్తే ఒక్కొక్క ఎయిడెడ్ పాఠశాలల్లో 10 నుంచి 20 మంది పని చేస్తుంటే కనీసం ఒకరిద్దరు కూడా టెట్ పాసైన వవారు లేనట్లే తెలుస్తోంది. దీంతో కరస్పాండెంట్లు పోస్టులు తక్కువ ఇవ్వడమే కాకుండా గుదిబండ లాంటి జీవోను తేవడం సబబుగా లేదని ఈ జీవోపైన అదనపు పోస్టుల కోసం కోర్టును ఆశ్రయించేందుకు సన్నద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. కడప, అన్నమయ్య ఉమ్మడి జిల్లాలో ఆరు ఎయిడెడ్ పాఠశాలలకు కలిపి 22 టటీచర్ పోస్టుల భర్తీకి ప్రభుత్వం జీవో ఇచ్చినట్లు సమాచారం. వీటిలో అన్నమయ్య జిల్లాకు సంబంధించి రైల్వేకోడూరులోని హెచ్ఎంఎం పాఠశాలకు 10 పోస్టులు ఇవ్వగా కడప జిల్లాలోని ఐదు పాఠశాలలైన ఒంటిమిట్ట ఓరియంటల్ యూపీ పాఠశాలకు మూడు పోస్టులు, కొండమాచుపల్లి ఎస్ఎస్వైఎన్ సంస్కృత హైస్కూలుకు ఒక పోస్టు, సిద్దవటంలోని ఎస్కేఆర్నగర్ జీవీఎస్ ఓరియంటల్ హైస్కూలుకు ఐదు పోస్టులు, కడప శారదా యూపీ పాఠశాలకు 1 పోసు, చౌడేశ్వరీ ఓరియంటల్ హైస్కూలుకు ఒకటి చొప్పున పోస్టులు మంజూరు చేస్తూ ప్రభుత్వం జీవో విడుదల చేసినట్లు తెలుస్తోంది. అయితే అన్నమయ్య జిల్లాలోని హెచ్ఎంఎం హైస్కూలుకు పది పోస్టులు ఇస్తే అక్కడ 20 మంది నిరుద్యోగ టీచర్లు పని చేస్తున్నట్లు తెలుస్తోంది. వీరిలో ఒక్కరు కూడా టెట్ పాస్ అయినట్లు లేదని సమాచారం. మిగిలిన పాఠశాలల పరిస్థితి కూడా అలాగే ఉన్నట్లుంది. అయితే గత కొన్నేళ్లుగా ఈ ఎయిడెడ్ పాఠశాలలో పనిచేస్తూ ఎప్పుడైనా ఉద్యోగాలు వస్తాయి మా జీవితాలు బాగుపడతాయని ఉన్న వయసు పోగొట్టుకొని శక్తి మేర లంచాలిచ్చి ఈ పాఠశాలలో ఉపాధ్యాయులుగా చేరితే ఇప్పుడు ప్రభుత్వం ఇచ్చిన జీవోకు అర్హత కాకపోవడం ఒక ఎత్తు అయితే అరా కొర పోస్టులు రావడం మరో ఎత్తు. దీనికి తోడు ఉద్యోగం రావాలంటే వచ్చిన పోస్టులు చూపి ఉన్న వారి మధ్య వేలం పాట రూపంలో అధికంగా బేర సారాలు లక్షల్లో జరుగుతుంటే అక్కడ నిరుద్యోగులుగా చేరిన నిరుపేదల పరిస్థితి దయనీయంగా తయారైనట్లు తెలుస్తోంది. అప్పట్లో ఎయిడెడ్ పాఠశాలలో ఉద్యోగం కోసం చేరేందుకు ఎన్నో పలుకుబడులు ఉపయోగించిన జిల్లా స్థాయి అధికారులకు కాదు అలాంటి జిల్లాలను ఎన్నింటినో చూసే పెద్ద సార్కు ముట్ట చెప్పందే స్కూలులో ఉద్యోగం రాదని ఒకటి రెండు లక్షల వరకు తీసుకొని ఉద్యోగాలు ఇచ్చినట్లు తెలుస్తోంది. ఈ విషయమై ఎయిడెడ్ పాఠశాలల కరస్పాండెంట్లను వివరణ కోరగా ఇదంతా సార్లు చూస్తున్నారన్నారు. వారిని అడిగితే ఎయిడెడ్ పాఠశాలల్లో ఇదంతా మామూలే. పోస్టులకు సంబంధించి అంత భారీ మొత్తంలో అడగడం లేదని తెలిపారు.

### భక్తులతో కిటకిటలాడిన

# శివాలయాలు

### : కార్తీక పౌర్ణమి సందర్భంగా నదీ స్నానాలు

### :దీపాలతో వెలిగిపోతున్న శివాలయాలు



బద్వేలు, నవంబర్26ప్రభాతవార్త :

కార్తీ క పౌర్ణమి సందర్భంగా పట్టణంలోని శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. ఆదివారం మధ్యాహ్నం నుంచి నిండు కార్తీకపౌర్ణమి రావడంతో సంధ్యా సమయంలో మహిళలంతా నదీస్నానాలు ఆచరించి అనంతరం అక్కడే దీపాలు వెలిగించారు. నదీస్నానాలు చేసి దీపాలు వెలిగించడం వలన వచ్చే పుణ్యమని భావించిన భక్తులు పట్టణంలోనిఊరిబయట ఉన్న చిన్న చిన్న చెరువులు, నదుల వద్ద బారులు తీరారు. కార్తీక పౌర్ణమి అంటే శివునికి ఎంతో ప్రీతికరం కావడంతో ఆరోజు భక్తితో శివుడిని కొలిచినా భక్తితో శివాలయంలో నది ఒడ్డున దీపాలు వెలిగించడం వలన కోరిన కోర్కెలు తీరుతాయన్న నమ్మకం , సోమవారం మధ్యాహ్నానికి పౌర్ణమి వెళ్లిపోవడంతో ఆదివారం రాత్రి శివాలయాలలో దీపాలతో కాంతిని నింపారు. ఏ శివాలయం చూసినా భక్తులతో కిటకిటలాడింది. మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని దీపాలు వెలిగించి శివుడిని ప్రార్థించారు. రూపరాంపేట ,చెన్నంపల్లె, నాగులచెరువు వద్ద ఉన్న శివాలయాలలో దీపాలు వెలిగిం చేందుకు కూడా వసతి లేని



పరిస్థితి ఏర్పడిందో మహిళలు తమ భక్తిని చాటేందుకు క్యూకట్టారు. అనంతరం శివుడిని దర్శించుకుని కోరిన కోర్కెలు తీరాలని మొక్కున్నారు. ప్రతి దేవాలయం వద్ద దీపకాంతులు వెలుగులు నింపాయి. అనంతరం శివుడిని దర్శించుకున్నారు. అనంత౯రం దేవాలయాలలో శివునికి అభిషేకం చేసి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.



### రాజ్యాంగ సంరక్షణ..

# మనందరి బాధ్యత



కడప, నవంబర్,26:- నవభారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యావత్ ప్రపంచానికి ఆదర్శనీయమని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎస్.బి. అంజాద్ భాష పేర్కొన్నారు. ఆదివారం స్థానిక మాసాపేట కూడలి నందు పల్లెకొండు సంపత్ కుమార్ ఆధ్వర్యంలో 74వ భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎస్.బి. అంజాద్ భాష పలువురు నాయకులు.ఈ సందర్భంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎస్.బి. అంజాద్ భాష మాట్లాడుతూ.. నవభారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యావత్ ప్రపంచానికి ఆదర్శనీయమని, ఆయన పోషించిన పాత్ర విశేషమైందని అన్నారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ త్యాగానికి, కృషికి, మొండి పట్టుదలకు, నిజాయితీకి, నిబద్ధతకు, చిత్తశుద్ధికి, క్రమశిక్షణకు, అకుంఠిత దీక్షాదక్షతకు... నిదర్శనం అన్నారు. అనంతరం ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎస్ బి అంజాద్ భాష చేతులమీదుగా ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.బి. అంజాద్ భాషా తో పాటు రాష్ట్ర సోషల్ వెల్ఫేర్ బోర్డు చైర్మన్ పులి సునీల్ కుమార్, ఇతర నాయకులు, నాయకురాళ్లు తదితరులు పాల్గొన్నారు.

# డా.అంబేద్కర్కు నివాళి

### లి లి లిభారత రాజ్యాంగ, న్యాయ (లా) దినోత్సవాల వేడుకలో జిల్లా జేసీ జి.గణేష్ కుమార్

కడప, నవంబర్ 26 : భారత రాజ్యాంగ పరిరక్షణ.. మన అందరి బాధ్యత అని, అందుకు ప్రతి భారతీయుడు తన వంతు కృషి చేయాలని.. జిల్లా జయింట్ కలెక్టర్ జి.గణేష్ కుమార్ పేర్కొన్నారు. ఆదివారం 74వ భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా.. కలెక్టరేట్ ప్రాంగణంలోని భారత రత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి జిల్లా జయింట్ కలెక్టర్ జి.గణేష్ కుమార్ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా స్పందన హాలులో ఏర్పాటు చేసిన సభా కార్యక్రమంలో జేసీ మాట్లాడుతూ.. రాజ్యాంగ పరిరక్షణకు భారతీయ పౌరుడిగా కృషి చేయడం మన బాధ్యత అన్నారు. అన్నివర్గాల ప్రజల సంక్షేమం, అభివృద్ధి, అభ్యున్నతిని కాంక్షించి.. రచించిన రాజ్యాంగ గ్రంథాన్ని 26 నవంబర్ 1949న జాతికి అంకితం చేసి.. రాజ్యాంగ నిర్మాతగా ప్రపంచ చరిత్రలో చిరస్థాయిగా నిలిచారన్న విషయాన్ని మనం స్మరించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఇదే రోజును జాతీయ న్యాయ దినోత్సవం, వరకట్న వ్యతిరేక దినోత్సవాలను కూడా నిర్వహిస్తోందన్నాను. త్యాగానికి, కృషి, సడలని పట్టుదల, నిజాయితీ, నిబద్ధత, చిత్తశుద్ధి, క్రమశిక్షణ, అకుంఠిత దీక్షాదక్షతలకు.. రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్. అంబెద్కర్ నిలువెత్తు నిదర్శనం అన్నారు.



## పెండ్లిమర్రిలో నిగనిగలాడుతున్న చామంతి

### - గతంలో కలెక్టర్లు పెండ్లిమర్రిని పూలమర్రిగా పిలిచేవారు..

### - ధరలు లేక లబోదిబోమంటున్న రైతన్నలు

పెండ్లిమర్రి, నవంబరు 26, ప్రభాతవార్త: మండలంలోని పెండ్లిమర్రిలో చామంతి పంట నిగనిగలాడుతోంది. కానీ ధరలు లేక రైతన్నలు లబోదిబోమంటున్నారు. మండలంలోని పెండ్లిమర్రి, నాగాయపల్లె, రంపతాడు, మొయిళ్లకాల్వ, వెల్లటూరు తదితర గ్రామాల్లో దాదాపు 300 నుంచి 500 ఎకరాల్లో చామంతి పంట సాగు చేశారు. చామంతి ఎక్కువగా పండించడం వల్ల గతంలో కలెక్టర్లు పెండ్లిమర్రిని పూలమర్రిగా పిలేవారు. కానీ ధరలు లేక రైతన్నలు పంట సాగు చేసిన ఖర్చులు కూడా రావడం లేదని తీవ్రంగా నష్టపోతున్నామని వారు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చెన్నై, ఏలూరు, విజయవాడలకు తరలిస్తున్నా బాడుగ ఖర్చులు కూడా రావడం లేదన్నారు. చామంతి రైతులు ఆశలు పెంచుకొని సాగు చేస్తున్నామని అయినా నష్టాలు తప్ప లాభాలు రావడం లేదని మనో వేదన చెందుతున్నారు. ప్రభుత్వమే తమను ఆదుకోవాలని వేడుకుంటున్నారు.



## ప్రపంచ దేశాలకు భారత రాజ్యాంగం ఆదర్శం..

### - రాజ్యాంగాన్ని కాపాడుకోవడమే దేశభక్తికి ప్రతీక

### - శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే శ్రీకాంత్రెడ్డి

రాయచోటి రూరల్, నవంబరు 26, ప్రభాతవార్త: ప్రపంచ దేశాలకు భారత రాజ్యాంగం ఆదర్శంగా నిలుస్తోందని రాయచోటి ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్రెడ్డి పేర్కొన్నారు. డా.బీఆర్ అంబేద్కర్ నిర్దేశకత్వంలో 1949 నవంబరు 26న భారత రాజ్యాంగం సిద్దమైందన్నారు. దేశాభివృద్ధిలో రాజ్యాంగమే కీలకపాత్ర పోషించిందని భారత ప్రజలు ఆకాంక్షలకు ప్రతీకగా రాజ్యాంగం నిలిచిందన్నారు. ఈ సందర్భంగా ఆయన రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు.



## ఘనంగా అంబేద్కర రాజ్యాంగ దినోత్సవం

పోరుమామిళ్ల,, నవంబర్26ప్రభాతవార్త : రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా ఆదివారం పట్టణంలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సర్కిల్ లోని విగ్రహానికి పలువురు పూలమాల వేసి ఘన నివాళులర్పించడం జరిగింది. ఒక్కరికీ అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత మానవ హక్కు సంఘం సెక్రటరీ ప్రసాదరావు, పోరుమామిళ్ల టౌన్ బీట్ ఆఫీసర్ కరుణాకర్, అంబేద్కర్ ఆశయ సాధన సమితి ఉపాధ్యక్షులు ప్రకాశం, వ్యవసాయ కార్మిక సంఘం డివిజన్ అధ్యక్షులు వీరయ్య, తిరువీధి జయరాములు, రాజేష్, ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి మల్లికార్జున, టీచర్ సిద్దయ్య తదితరులు పాల్గొన్నారు

## మిట్స్‌లో ఘనంగా ఎన్‌సిసి దినోత్సవం



కురబలకోట, నవంబర్ 26 ప్రభాతవార్త : అంగళ్ళులోని మిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో ఆదివారం 75వ ఎన్‌సిసి దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్.సి.కమల్‌బాషా మాట్లాడుతూ ప్రతి ఏడాది లాగే ఆదివారం ఎన్‌సిసి దినోత్సవాన్ని నిర్వహించుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో లెఫ్టినెంట్ డాక్టర్ నవీన్‌కుమార్, ఎన్‌సిసి క్యాడెట్లు పాల్గొన్నారు.

### నిబద్ధత కలిగిన ఎస్‌టీయూ నాయకునిపై చేసిన అసత్య ఆరోపణలు తగవు
### - ఎస్టీయూ జిల్లా అధ్యక్షుడు పిల్లి రామకృష్ణ

రాజంపేట, నవంబరు 26, ప్రభాతవార్త: నీతికి, నిజాయితీకి నిబద్ధత కలిగిన ఎస్టీయూ రాష్ట్ర కార్యదర్శి ఆదినారాయణరెడ్డిపై బంజారా కుల సంఘం నాయకుడు విశ్వనాథనాయక్ మనస్సాక్షి యూట్యూబ్ ఛానల్‌లో చేసిన అసత్య ఆరోపణలపై జిల్లా రాష్ట్ర ఎస్‌టీయూ నాయకులు తీవ్రస్థాయిలో ఖండించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు పిల్లి రామకృష్ణ, కార్యదర్శి భాస్కర్‌రెడ్డి, ఎస్టీయూ సంఘం నాయకులు మధు, శివారెడ్డి, సుబ్రమణ్యం రాజు, బాలసుబ్రమణ్యం, యానాదయ్యలు రాజంపేట ప్రభాతవార్తకు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఆరోపణలు చేసిన కుల సంఘం నాయకుడు విశ్వనాథ నాయక్ బాధ్యతగా కులాలకు అతీతంగా పని చేయాల్సిన మండల విద్యాశాఖాధికారిణి కుల సంఘం నాయకులను ప్రేరేపించి చేయించిన అసత్య ఆరోపణలపై తక్షణం క్షమాపణలు చెప్పకపోతే ఎస్టీయూ రాష్ట్ర, జిల్లా సంఘాలు వీరిచే తగిన మూల్యం చెల్లించుకునేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని సంఘ నాయకులు తీవ్రంగా హెచ్చరించారు.

## న్యాయ విజ్ఞాన సదస్సు

కడప లీగల్, నవంబరు 26, ప్రభాతవార్త: రాజ్యాంగ దినోత్సవం (లాడే) మరియు వరకట్న వ్యతిరేక దినోత్సవం సందర్భంగా అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి ఎం.ప్రదీప్ నగరంలోని ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కళాశాలలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీమతి శాంత, డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్, ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ శ్రీమతి సీహెచ్ జ్యోతి, ఫిజికల్ డైరెక్టర్ శ్రీమతి నాగమ్మ, హెడ్ ఆఫ్ ది ఫార్మసీ సెక్షన్ శ్రీమతి సుజాత, అధ్యాపకులు, విద్యార్థినిలు పాల్గొన్నారు.

## బాస్కెట్ బాల్ ఆటలో కెఎస్‌ఆర్‌ఎం విధ్యార్ధుల ప్రతిభ

కడప,నవంబర్ 26 ప్రభాతవార్త;

గుంటూరులో జరిగిన బాస్కెట్ బాల్ ఆటలో వైఎస్ఆర్ జిల్లాకు చెందిన కెఎస్ఆర్ఎమ్ మహిళా జట్టు తృతియ్య స్దానాన్ని కైవసం చేసుకొంది.గుంటూరు లోని ఆచార్య నాగారు ్జన విశ్వవాధ్యాలయపు క్రీడా ఆవరణంలో నవంబర్ 17 నుంచి 19 వరకూ బాస్కెట్ బాల్ ఆటల పోటీలు జరిగిన విషయం తెలిసిందే.ఎపి ఇంటర్ డిస్ట్రిక్ సీనియర్ పురుషులు మహళల బాస్కెట్ బాల్ చాంపియన్ షప్ పోటలలో వైఎస్ఆర్ జిల్లా కు చెంది మహిళా జట్టు తృతియ్య స్దానాన్ని కైవసం చేసుకోవడం పట్లా పోటీలో పాల్గొన్న విద్యార్దులను కళాశాల ప్రదానాచార్యులు డాక్టర్ విఎస్ఎన్ మూర్తి అభినందించారు.అదే విదంగా కళాశాల మేనేజింగ్ డైరెక్టర్ కందుల చంద్ర ఓబుల్‌రెడ్డి విద్యార్దులను ప్రత్యేకంగా అభినందించారు.విద్యతో పాటు క్రీడా రంగంలో కూడా ప్రతిభను ప్రతి విద్యార్ది కనబరచాలని తెలిపారు.

## ఆర్ట్స్ కళాశాలలో భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

ప్రభుత్వ పురుషుల కళాశాల స్వయం ప్రతిపత్తి కడప ఎన్ఎస్ఎస్ విభాగం వారు భారత రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపల్ డాక్టర్ జి రవీంద్రనాథ్ గారు, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎం రమేష్ గారు మరియు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ . సావిత్రి, శివరామకృష్ణ మరియు డాక్టర్ అంకాల నాగరాజు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నమస్కరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా డా వై సావిత్రి ప్రోగ్రాం అఫిసర్ అధ్యాపకులు మరియు విద్యార్ధినీ విద్యార్థుల చేత రాజ్యాంగ పీఠిక ప్రతిజ్ఞ చేయించారు.

## నలుగురితో మంచిగా ఉంటూ ప్రతి ఒక్కరూ ధర్మమార్గంలో నడవాలి
### - యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యం




రాయచోటి, నవంబరు 26, ప్రభాతవార్త: నిస్వార్థ సేవలకు మారుపేరు మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ అని కొనియాడారు. రాజమండ్రి వాస్తవ్యులు ఆంధ్రా యూనివర్శిటీ యోగా సర్టిఫికెట్ హోల్డర్ యోగా స్రామాట్ తొడ రాము, అన్నమయ్య జిల్లా రాయచోటి పట్టణంలో ప్రతిభా జూనియర్ కళాశాలలో మానవతా నెలవారి సమావేశం అధ్యక్షులు చింతలరెడ్డి వెంకటరామిరెడ్డి, ఛైర్మన్ అరమాటి శివగంగిరెడ్డిల అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో మానవతా ఉపాధ్యక్షులు సంచుల ఖాదర్‌బాషా, సెక్రటరీ వెంకటరమణ నాయుడు, ట్రెజరర్ రెడ్డప్పరెడ్డి, మానవతా మాజీ అధ్యక్షులు వెంకటేష్, కనపర్తి శివశంకర్‌రెడ్డి, కోఛైర్మన్ షకీల్, జిల్లా కమిటీ సభ్యులు ఆనందరెడ్డి, గౌరవ సలహాదారులు వెంకట రమణ, సభ్యులు శ్రీదర్‌రెడ్డి, రవి శంకర్‌రెడ్డి, మురళీమోహన్‌రెడ్డి, ఆర్‌వీ రాజు తదితర మానవతా కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## కెఓఆర్ఎం కాలేజీలో ఉచిత కంటి వైద్య శిభిరం

కడప,నవంబర్ 26 ప్రభాతవార్త;

కడప నగరంలోని స్దానిక కెఓఆర్ఎమ్ ఇంజనీరింగ్ కాలేజిలో శనివారం ఉచిత కంటి వైద్య శిభిరాన్ని నిర్వహించారు.ప్రముఖ భారతి ఆసుపత్రి వారి ఆద్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.ఇందులో సుమారు 200 మంది విద్యార్దులకు కంటి పరీక్షలను నిర్వహించారు.అవసరమైన వారికి ఉచితంగా మందులను పంపిణీ చేసారు.కార్యక్రమంలో బారతి కంటి ఆసుపత్రి కి చెందిన డా,శివతేజారెడ్డి,మరియూ సిబ్బంది,ప్రిన్స్ పాల్ లావణ్య,ఎన్ఎస్ఎస్ కోఆర్టినేటర్ విబాగ అదిపతులు రెడ్డిప్రసన్న,రెడ్డిమురళి,మధుసూదన్‌రావు,చంద్రకళ, రమేష్‌బాబు,తదితరులు పాల్గోన్నారు.ఈ కంటి వైద్య శిభిరానికి విశేష స్పందన లబించింది.

## ఎమ్మెల్యేగా గెలిపించండి
## అభివృద్ధి అంటే ఏమిటో చేసి చూపిస్తా : గంటా నరహరి



వీరబల్లి,నవంబర్26,ప్రభాత వార్త: తనను వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలిపించండి అభివృద్ధి అంటే ఏమిటో చేసి చూపిస్తానని రాజంపేట టిడిపి నాయకుడు గంటా నరహరి తెలిపారు. ఆదివారం ఆయన మండలంలోని సానిపాయ, సోమవరం హరిజనవాడ, వంగిమళ్ల పెద్ద హరిజనవాడ గ్రామాల్లోని ఆడపడుచులకు చీరలు పంపిణీ కార్యక్రమము చేశారు. ఈ సందర్భంగా సోమవరం హరిజనవాడలో చీరల పంపిణీ కార్యక్రమములో ఆయప మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే అభివృద్ధి అంటే ఏమిటో చేసి చూపిస్తానని తెలిపారు. నియోజకవర్గంలోనే వీరబల్లి చాలా వెనుకబడిన ప్రాంతం అయినప్పటికీ ఇక్కడ బేనిషా మామిడి పండ్లకు ప్రపంచ వ్యాప్తంగా మంచి పేరు ఉందని తెలిపారు. అయినా కూడా ఇక్కడి నాయకులు రైతులను పట్టించుకోక పోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ కార్యక్రమములో రాజంపేట మాజీ మార్కెట్ యార్డు ఛైర్మెన్ ఎద్దల సాగర్, నాగముని రెడ్డి, సుబ్బనరసయ్య, వీరబల్లి మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు పెడబల్లి జయరామిరెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షుడు అబ్బూరి నాగరాజు, మండల ఉపాధ్యక్షురాలు కొల్లి. లలితమ్మ, టిడిపి నాయకులు గుదే నాగార్జున, కొల్లి నాగసుబ్బయ్య నాయుడు, కొల్లి క్రిష్ణయ్య నాయుడు, వేముల వెంకట సుబ్బయ్య, రాయ వెంకట్రమణ నాయుడు, కోనేటి చంద్రాయుడు, పెద్దివీటి శ్రీనివాసులు, సోమారపు చిన్న రెడ్డెయ్య, సోమారపు సుబ్బరాయుడు, ఎద్దల చెన్నయ్య, ప్రజలు పాల్గొన్నారు.

## గుర్తుకొస్తున్నాయ్..గుర్తుకొస్తున్నాయో
### 41ఏళ్ల తరువాత విద్యార్థుల కలయిక



మదనపల్లె, నవంబర్ 26 ప్రభాతవార్త : 41ఏళ్ళ క్రితం పదవ తరగతిలో చదువుకొన్న పూర్వ విద్యార్థులు ఆదివారం చదువుకొన్న పాఠశాలలో కలుసుకొని ఒకరొకరు అలింగనం చేసుకొని పాత జ్ఞాపకాలను నెమరు వేసుకొన్నారు. పట్టణంలోని జిల్లా పరిషత్ హైస్కూల్ 1981-82 సంవత్సరంలో పదవ తరగతి చదివిన 100మంది విద్యార్థులు అపూర్వ కలయిక సమావేశం ఏర్పాటుచేసుకొన్నారు. ఈ సమావే శంలో విద్యార్థులు స్కూల్‌లో ఆడిన ఆటలు, పాడిన పాటలు, ఉపాధ్యాయుల గురించి గుర్తు చేసుకొన్నారు. పాఠశాల గదుల్లో తిరుగుతూ పాత జ్ఞాపకాలను నెమరు వేసుకొన్నారు. ఎన్నో ఏళ్ళ క్రితం చదువుకొని ఎక్కడో ఉన్నత ఉద్యోగాలు చేసుకొంటూ ఒక్కసారిగా అందరూ కలవడం వారిలోనే ఆశ్చర్యానికి గురి చేసింది. సాధారణంగా పాఠశాలల నుంచి వెళ్లిన పదినుంచి 20ఏళ్ళలోపు కలుసుకోవడం జరుగుతుంది. అలాంటిది 41ఏళ్ళ తరువాత పూర్వ విద్యార్థులు కలుసుకోవడం అభినందనీయం. ఆర్టీసి టూ డిపో మేనేజర్ నిరంజన్ సహకారంతో పూర్వ విద్యార్థులు కలుసుకోవడం జరిగిందని పలువురు తెలిపారు.

## ఘనంగా భక్త కనకదాస జయంతోత్సవం



పులివెందుల, నవంబర్ 26, ప్రభాతవార్త : పులివెందులలో భక్త కనకదాస జయంతోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కురబ కులస్థుల ఆరాధ్య దైవం కనకదాస జయంతిని ఇక్కడ నిర్వహించారు. ఇందులో భాగంగా ఉదయం పూలంగళ్ల కూడలి నుండి కళాకారుల నృత్యాలు, బాణసంచా నడుమ కురబులు ర్యాలీ నిర్వహించారు. ఎంపీ గోరంట్ల మాధవ్ ఈ వేడుకల్లో పాల్గొన్నారు.

## ఆర్‌ఎస్‌యూ 9వ రాష్ట్రష మహాసభల లోగో ఆవిష్కరణ




కడప ఎడ్యుకేషన్, నవంబరు 26, ప్రభాతవార్త: జనవరి 7, 8 తేదీల్లో కడపలో జరుగుతున్న రెవల్యూషనరీ విద్యార్థి సంఘం (ఆర్ఎస్‌యూ) ఏపీ 9వ రాష్ట్ర మహాసభల లోగోను కడప నగరం స్థానిక జాప్ కార్యాలయంలో డా.ఓబుల్‌రెడ్డి, ఆర్ఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షులు రవిశంకర్‌రెడ్డి లోగో విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్‌యూ రాష్ట్ర కార్యదర్శి శ్రీధర్, కడప జిల్లా అధ్యక్షులు ప్రశాంత్, చిత్తూరు జిల్లా అధ్యక్షులు క్రిష్ణరెడ్డి, నెల్లూరు జిల్లా అధ్యక్షులు నాగేశ్వరరావు, సత్యసాయి జిల్లా అధ్యక్షులు చరణ్, అనంతపురం జిల్లా అధ్యక్షులు బీమేష్, గుంటూరు జిల్లా అధ్యక్షులు రాజు, అన్నమయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి వీరాంజనేయులు, కడప జిల్లా ఉపాధ్యక్షులు చెన్నకేశవరెడ్డి, కడప నగర అధ్యక్షులు హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## భారత్ సంకల్ప యాత్రలో హెల్త్ కార్డుల ఉజ్వల గ్యాస్ పంపిణీ



రామాపురం, నవంబరు 26, ప్రభాతవార్త: వీక్షిత్ భారత్ సంకల్ప యాత్రలో హెల్త్ కార్డులు ఉజ్వల గ్యాస్ కనెక్షన్లు గ్యాస్‌లు అన్నమయ్య జిల్లా డీఎంహెచ్‌వో డా.కొండయ్య, మార్కెట్ కమిటీ ఛైర్మన్ విశ్వనాథరెడ్డి, ప్రభాకర్ ఇండియన్ యజమాని సీవీ సుబ్బారెడ్డిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ఛైర్మన్ విశ్వనాథ్‌రెడ్డి, సర్పంచ్ రత్నమ్మ, ధనలక్ష్మీ, డీఎల్‌పీవో హరినారాయణ, వవైద్యాధికారి వినోద్‌కుమార్, ఎంఈవో రామకృష్ణుడు, నాగమణి, ఉషారాణి, మండల పరిషత్ జిలానీ, రేఖం నారాయణ, రఘురామయ్య, శివయ్య, కర్ణ, మురళీ, ఆంజనేయులు, తిమ్మారెడ్డి, సుబ్బయ్య, సచివాలయ సిబ్బంది, గ్యాస్ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

## శిల్పారామంలో ఆట పాట అదుర్స్..



కడప కార్పొరేషన్, నవంబరు 26, ప్రభాతవార్త: కడప శిల్పారామంలో ఆహ్లాదకరమైన వాతావరణంలో చిన్నారులు తమ డ్యాన్స్ ప్రతిభతో సందర్శకులను, ప్రేక్షకులను అలరించారు. విస్సా మూవీ పద్మాకర్ ఆధ్వర్యంలో ఆదివారం కడప శిల్పారామంలోని శిల్పకళా వేదికపై కమలాపురానికి చెందిన కిశోర్ డ్యాన్స్ అకాడమీ విద్యార్థులు సినీ భక్తి పల్లె జానపద నృత్య ప్రదరశనలు చేశారు. కార్యక్రమాన్ని శిల్పారామం పరిపాలనాధికారి శివప్రసాద్‌రెడ్డి పర్యవేక్షించారు.

## రాజ్యాంగ సంరక్షణ.. మనందరి బాధ్యత
### - జేసీ ఫర్హాన్ అహ్మద్‌ఖాన్



రాయచోటి, నవంబరు 26, ప్రభాతవార్త: బారత రాజ్యాంగ పరిరక్షణ మన దరి బాధ్యత అని అందుకు ప్రతి భారతీయుడు తన వంతు కృషి చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్హాన్ అహ్మద్‌ఖాన్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి సత్యనారాయణతో పాటు ఏవో బాలకృష్ణ వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కార్తీక పౌర్ణమి పూజలు



రాయచోటి, నవంబరు 26, ప్రభాతవార్త: కార్తీక పౌర్ణమి పర్వదినం పురస్కరించుకొని రాయచోటి పట్టణంలో శివాలయం చెక్‌పోస్టు శ్రీఉమామహేశ్వర ఆలయంలోశ్రీ ఉమా మహేశ్వర స్వామి అమ్మవారిని ప్రధానఅర్చకులునటరాజ స్వామి ప్రత్యేక అలంకరణ గావించారు.అనంతరంస్వామివారికిప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వమించి భక్తులకు తీర్థ ప్రసాదాలు వితరణ చేశారు. ఆలయ పర్యవేక్షణ సభ్యులు ప్రతిభాజూనియర్‌కళాశాల కరస్పాండెంట్ రాయచోటి మానవతా శాఖ ఛైర్మన్ అరమాటి శివగంగిరెడ్డి, గంగాధర్ నాయుడు ఆధ్వరనయంలో అన్నిరకాల వసతి సదుపాయాలు భక్తులకు కల్పించారు.

**భక్తి శ్రద్దలతో శ్రీ లక్ష్మీ నరసింహ స్వామికి పూజలు**

గోపవరం,నవంబర్ 26 ప్రభాతవార్త; మండలంలోని వల్లెరవారిపల్లెకు సమీపంలో వెలసిన శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారికి కార్తీక మాస రెండవ శనివారం శని త్రయోదశి సందర్భంగా భక్తి శ్రద్దలతో ప్రత్యేక పూజాభిషేకాలను నిర్వహించారు. .బద్వేలుకు చెందిన విలేఖరి దూళ్ళ రమేష్ యాదవ్ ధర్మపత్ని రాజేశ్వరి వీరి కుటుంబ సభ్యుల ఆర్థిక సహకారంతో ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమం జరిగింది,గ్రహ దోషాలకు గురైన వారికోసం ప్రత్యేక పూజలను నిర్వహించారు.

## డా.అంబేద్కర్‌కు నివాళి



దువ్వూరు, నవంబరు 26, ప్రభాతవార్త: ఆదివారం భారత రాజ్యాంగం దినోత్సవం సందర్భంగా ది బుద్దిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో జిల్లా మరియు మండల శాఖ సభ్యులు కలిసి భారత రాజ్యాంగ దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జఅయ్‌బాబు, చెన్నప్ప, బాబు, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

**శివనామ స్మరణతో మారుమోగిన శివాలయాలు**

లక్కిరెడ్డిపల్లె, నవంబరు 26, ప్రభాతవార్త: కార్తీక పౌర్ణమి సందర్భంగా మండలంలోని శివాలయాలతో పాటు గంగమ్మ దేవత ఆలయాలు, నామాల గుట్టపై వెలసిన ఏడుకొండల శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయం, మర్రిచెట్టు శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం, విశ్వభారతి స్కూలు సమీపంలోని శివాలయంలో పెద్ద సంఖ్యలో మహిళా భక్తులు పాల్గొని కార్తీక దీపాలు వెలిగించి ఓం నమ:శివాయా అంటూ భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు.

## కడప ఉమ్మడి జిల్లా సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడిగా కోనంపేట సర్పంచ్ మోతుపూరి లక్ష్మీనారాయణ



లక్కిరెడ్డిపల్లె, నవంబరు 26, ప్రభాతవార్త: కడప ఉమ్మడి జిల్లాల సర్పంచ్‌ల సంఘం కమిటీ అధ్యక్షుడుగా అన్నమయ్య జిల్లా కోనంపేట సర్పంచ్‌ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఏపీ పంచాయతీరాజ్ సర్పంచ్‌ల సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు యలమంచిలి రాజేంద్రప్రసాద్ ప్రకటించారు. ఆదివారం తిరుపతిలో కోలా రెసిడెన్సీలో జరిగిన రాష్ట్ర సర్పంచ్‌ల సంఘం సమావేశంలో ఆయన ఈ విషయం వెల్లడించారు. జిల్లా కమిటీ అధ్యక్షుడుగా నన్ను ఎన్నుకున్నందుకు రాష్ట్ర సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు రాజేంద్రప్రసాద్‌కు, లక్కిరెడ్డిపల్లె మాజీ ఎమ్మెల్యే ఆర్.రమేష్‌కుమార్‌రెడ్డికి, కోనంపేట సర్పంచ్ లక్ష్మీనారాయణ ఉమ్మడి కడప జిల్లాలోని సర్పంచ్‌లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సర్పంచ్‌ల సంఘం ఛాంబర్ ఉపాధ్యక్షులు మునిరెడ్డి, అన్నమయ్య జిల్లాలో సర్పంచ్ పార్థసారధిరెడ్డి, చెమ్మడపల్లి సర్పంచ్ వాసు తదితరులు పాల్గొన్నారు.

## హిందూ ధర్మం, సంస్కృతి ప్రపంచానికే ఆదర్శం
### - శ్రీశ్రీశ్రీ చిదానందగి స్వామీజీ




బి.కొత్తకోట, నవంబరు 26, ప్రభాతవార్త: హిందూ ధర్మం, సంస్కృతి, సంప్రదాయాల గొప్పతనం ప్రపంచ దేశాలకే ఆదర్శనీయమని శ్రీశ్రీశ్రీ చిదానందగి స్వామీజీ హితబోధ చేశారు. ఆదివారం బి.కొత్తకోట బాలికల హైస్కూల్లో సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో హిందూ ధార్మిక, సమ్మేళన కార్యక్రమం వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా బికొత్తకోట నగర పంచాయతీ జైశ్రీరాం నినాదాలతో మారుమోగడం విశేషం. ఈ కార్యక్రమంలో శీలం రంగారెడ్డి, టీజీ నరసింహులు, రాజేశ్వరమ్మ, భాస్కర్, కేషనాచార్యులు, గోపాల్ రావ్, హిందూ భక్తులు, బంధువులు, రామకభక్తులు, ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు, బీజేవైఎం కార్యకర్తలు, ప్రజలు వందలాదిగా పాల్గొన్నారు.

## బిసిలు రాజ్యాధికారం దిశగా అడుగులు వేయాలి
### వాల్మీకి వ్యవస్థాపక అధ్యక్షులు పులి శ్రీనివాసులు



మదనపల్లె, నవంబర్ 26 ప్రభాతవార్త : బిసిలు రాజ్యాధికారం దిశగా అడుగులు వేయాల్సిన సమయం ఆసన్నమైందని వాల్మీకి సంఘం రాష్ట్ర వ్యవస్థాపకులు పులి శ్రీనివాసులు తెలిపారు. పట్టణంలోని బెంగుళూరు రోడ్డు, నక్కలదిన్నె షెటిల్‌కోర్టులో వాల్మీకిసంఘం ఆధ్వర్యంలో బిసి కుల జనగణన అంశంపై రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈసమావేశానికి జనసేన రాయలసీమ కోకన్వీనర్ రాందాస్‌చౌదరి, టిడిపి రాజంపేట పార్లమెంటు జిల్లా సెక్రటరీ దొరస్వామినాయుడు, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు రెడ్డిసాహెబ్, భారతీయ అంబేద్కర్ సేన లక్ష్మీనారాయణ, బహుజన వ్యవస్థాపకులు శ్రీచందు, వివిద కులసంఘాలు, ప్రజాసంఘాల నాయకులు పాల్గొని మాట్లాడారు. తరతరాలుగా బిసిలకు తీవ్ర అన్యాయం జరుగుతోందని హక్కుల సాధన కోసం అందరూ ఐక్యంగా పోరాటాలు చేయాలన్నారు. రాయలసీమలో 32 నియోకవర్గాల్లో వాల్మీకుల ప్రభావం ఉందని తెలిపారు. బిసిలను రాజకీయంగా అణగదొక్కుతున్నారని తెలిపారు. వాల్మీకుల రిజర్వేషన్ల అంశాన్ని పవన్‌కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్ళి న్యాయం చేస్తామని రాందాస్‌చౌదరి తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు జంగాల శివరామ్, మంజునాథ్, చిట్టిబాబు, జయసింహా, సురేంద్ర, రెడ్డప్ప, రమేష్‌యాదవ్, అమరేంద్రనాయక్ తదితరులు పాల్గొన్నారు.

## అరుణాచలంకు 13 ఆర్టీసి సర్వీసులు
### రెండవ డిపో మేనేజర్ నిరంజన్



మదనపల్లె, నవంబర్ 26 ప్రభాతవార్త : కార్తీక పౌర్ణమి సందర్భంగా తమిళనాడులోని అరుణాచలంకు మదనపల్లె ఆర్టీసి టూ డిపో నుంచి 13ప్రత్యేక సర్వీసులు ఏర్పాటు చేసినట్లు డిపో మేనేజర్ నిరంజన్ తెలిపారు. ప్రతి పౌర్ణనాకి భక్తుల సౌకార్యర్థం ఆర్టీసి టూ డిపో నుంచి ప్రత్యేక బస్సు సర్వీసులను పంపతున్నట్లు ఆయన తెలిపారు. ఇందులో భాగంగానే ఆదివారం అధికసంఖ్యలో ప్రయాణికుల సౌకర్యార్థం బస్సు సర్వీసులను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అదే విధంగా టూ డిపో ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ దినోత్సవం ఘనంగా నిర్వహించినట్లు తెలిపారు. ముఖ్య అతిధులుగా టూ డిపో రిటైర్డు డిఎం ముని వెంకటప్ప, అసోసియేషన్ నాయకులు అర్జున్‌నాయక్, చలపతి తదితరులు పాల్గొన్నారు.

## డిసెంబర్ 8న రాష్ట్ర వ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి
### - రాయచోటి ప్రాజెక్టు కార్యదర్శి డి.భాగ్యలక్ష్మీ

చిన్నమండెం, నవంబర్ 26(ప్రభాతవార్త): అంగన్వాడీ సమస్యల పరిష్కారానికి ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్(సిఐటీయూ) అనుబంధం డిసెంబర్ 8న రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడీ ఉద్యోగులు నిరవధిక సమ్మె చేయాలని నిర్ణయించారు. ఈ సమ్మెను జయప్రదం చేయాలని చిన్నమండెం మండలంలోని అంగన్వాడీ వర్కర్స్, హెల్పర్స్, మినీ వర్కర్లకు రాయచోటి ప్రాజెక్టు కార్యదర్శి డి.భాగ్యలక్ష్మీ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నికలకు ముందు తెలంగాణ కన్నా అదనంగా వేతనాలు పెంచుతామన్నారు. ఎఫ్ఆర్ఎస్ యాప్ రద్దు చేయాలని, పెండింగ్‌లో ఉన్న సెంటర్ అద్దెలు కూరగాయలు గ్యాస్ బిల్లులు చెల్లించాలన్నారు. రాయచోటి ప్రాజెక్టు పెండింగ్ శాలరీ వెంనటే వర్కర్ల అకౌంట్‌లో వేయాలని, రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ రూ.5 లక్షలు ఇవ్వాలని, పెన్షన్ సౌకర్యం కల్పించాలని ఈ సమస్యలు పరిష్కారానికి తలపెట్టిన రాష్ట్ర వ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని ఆమె కోరారు .ఈ కార్యక్రమంలో రమణమ్మ, ఉమా, మేరీ, రెడ్డమ్మ, అంజలి, జలజ, శైలజ, పీరమ్మ, వర్కర్లు పాల్గొన్నారు.

## వృద్ధుడు దారుణ హత్య

- మృతుడు ఎల్ఐసీ ఉద్యోగిగా గుర్తింపు
- భార్య, కుమారుడే హత్య చేశారా?
- పోలీసుల అదుపులో భార్య, కుమారుడు
- భిన్న కోణాల్లో విచారిస్తున్న సి.కె.దిన్నె పోలీసులు



క్రైం, నవంబరు 26, ప్రభాతవార్త: కడపజిల్లాలోని సి.కె.దిన్నె మండల పరిధిలో గల మామిళ్లపల్లె గ్రామ పరిసర ప్రాంతాల్లో శనివారం రాత్రి కానగడ నాగభూషణం(59) అనే వృద్ధుడు దారుణ హత్యకు గురయ్యాడు. మృతుడు ఎల్ఐసీ కార్యాలయంలో పని చేసి పదవీ విరమణ చెందిన వ్యక్తిగా పోలీసులు గుర్తించారు. శనివారం రాత్రి తన స్నేహితుడైన ఓబుల్‌రెడ్డిని తాను నివాసం ఉంటున్న చంద్రప్రతాప్ కాలనీ వద్ద నుంచి అతని ఇంటి వద్ద దించి తిరిగి ఇంటికి వెళ్తుండగా గుర్తు తెలియని వ్యక్తులు ముసుగులు ధరించి తలపై కొట్టి దారుణంగా హత్య చేశారు. ఈ హత్యకు సంబంధించి స్థానికులు, సి.కె.దిన్నె పోలీసుల సమాచారం మేరకు వివరాలిలా ఉన్నాయి. మామిళ్లపల్లె దళితవాడకు చెందిన నాగభూషణం ఎల్ఐసీలో ఉద్యోగం చేస్తూ ప్రకాష్‌నగర్‌లో నివాసం ఉండేవాడు. ఇతనికి భార్య, ముగ్గురు పిల్లలున్నారు. అయితే కొన్ని సంవత్సరాలుగా భార్యభర్తల మధ్య మనస్పర్ధలు రావడంతో ఇరువురు వేరుగా ఉంటున్నారు. ప్రకాష్‌నగర్‌లోని తన సొంత ఇంటిలో తన ఇద్దరు కుమారులు మునికుమార్, సుభాష్, భార్య పుష్పావతి ఉంటున్నారు. నాగభూషణం పదవీ విరమణ పొందిన తరువాత ఇటీవల మామిళ్లపల్లెలోని చంద్రప్రతాప్ కాలనీలో ఓ ఇంటిని కొని రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తుండేవాడు. నాగభూషణం తన భార్య తనను పట్టించుకోవడం లేదని ఇరువురు సంసార జీవితంలో వచ్చిన గొడవలతో వేరుగా ఉంటూ కోర్టులో ఇటీవల భార్యభర్తలు విడాకులు కూడా తతీసుకున్నారు. అయితే గతంలో కడప డివిజన్ కార్యాలయంలో పనిచేస్తున్న సమయంలో భార్యభర్తలు ఒకే ఇంట్లో ఉంటున్న సమయంలో భార్య, చిన్నకుమారుడు ఇరువురు కలిసి డబ్బు కోసం నాగభూషణం స్థానిక మహావీర్ సర్కిల్‌లో కిడ్నాప్ చేసిన కేసులో భార్య, చిన్న కుమారులు నిందితులుగా ఉన్నారు. ఆ కేసు కడప మొదటి అదనపు మెజిస్ట్రేట్ కోర్టులో విచారణ జరుగుతోంది. ఈనేపథ్యంలో నాగభూషణం ఇటీవల కాలంలో కడప నఉంచి రాయచోటికి బదిలీ చేయించుకొని రాయచోటిలో ఇంటిని అద్దెకు తీసుకొని ఉండేవాడు. ఇటీవల కాలంలో ఉదయం మార్నింగ్ వాక్ చేస్తుండగా స్థానిక మైదానంలో గుర్తు తెలియని వ్యక్తి అతన్ని చంపడానికి ప్రయత్నించి వెనక వైపు కత్తితో పొడవడంతో మైదానంలో రక్తపు మడుగులో పడిపోయాడు. స్థానికులు చికిత్సకు తరలించారు. అప్పట్లో తన భార్య, కుమారుడే తనను హత్య చేయడానికి పథకం రూపొందించారని నాగభూషణం పోలీసులకు పిర్యాదు చేశాడు. ఆ కేసు కూడా రాయచోటి కోర్టులో విచారణ జరుగుతోంది. గత ఏడాది పదవీ విరమణ పొంది తద్వారా వచ్చిన డబ్బుతో చంద్రప్రతాప్‌నగర్‌లో ఇళ్లు కొని తనకు పరిచయం ఉన్న వారితో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసేవాడు. ఈ నేపథ్యంలో శనివారం రాత్రి కడపలో తన స్నేహితుడు ఓబుల్‌రెడ్డిని తన ద్విచక్ర వాహనంలో ఎక్కించుకొని మామిళ్లపల్లెలో అతని దించి తిరిగి చంద్రప్రతాప్‌నగర్‌లోని తన ఇంటికి వెళ్తుండగా మార్గమధ్యలో గుర్తు తెలియని వ్యక్తులు రాత్రి 9.30 గంటల సమయంలో హత్య చేశారు. సమాచారం తెలుసుకున్న తన సోదరుడు సుబ్బరామయ్య, ఓబుల్‌రెడ్డిలు సి.కె.దిన్నె పోలీసులకు పిర్యాదు చేశారు. సీఐ, వారి సిబ్బంది మృతదేహాన్ని మార్చురీకి పంపి విచారణ చేస్తున్నారు.పోలీసుల అదుపులో భార్య, కుమారుడునాగభూషణం హత్య తన భార్య, చిన్న కుమారుడే హత్య చేసి ఉంటారని మృతుడి తమ్ముడు సి.కె.దిన్నె పోలీసులకు ఫిర్యాదు చేయడంతో వారిని అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్లు తెలుస్తోంది. అంతేకాకుండా ఇతరత్రా కారణాలున్నాయా? రియల్ ఎస్టేట్‌లో లావాదేవీలు, తగాదాల వల్ల జరిగిందా? అన్న కోణంలో పోలీసులు లోతైన దర్యాప్తు చేస్తున్నారు. ఏది ఏమైనా పోలీసుల విచారణలో పూర్తి వివరాలు వెల్లడి కావాల్సి ఉంది. ఏది ఏమైనా కడపలో జరిగిన హత్యల పరంపరల వల్ల ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు.

# ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం

కేవి.పల్లె, నవంబరు 26 ప్రభాతవార్తః మండలంలో భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భగా ఏపీ ఎమ్మార్పీయస్ అన్నమయ్య జిల్లా అధ్యక్షులు దొడ్డి సురేష్ మాట్లాడుతూ దేశ ప్రజలకు స్వేచ్ఛ సమానత్వం అందిస్తూ రూపొందించిన రాజ్యాంగాన్ని గౌరవిస్తూ బాధ్యత గల పౌరులుగా మెలుగుదామని రాజ్యాంగ ప్రతిఫలాలు దేశ ప్రజలందరికిరాజ్యాంగ దినోత్సవ శుభాకాంక్షలుతెలిపారు. ఈకార్యక్రమంలో ఎస్సై లోకేష్, వైసీపీ యూత్ కన్వీనర్ గజ్జల శీనురెడ్డి, దర్మారెడ్డి, రవిరెడ్డి, ఇమ్రాన్‌ఖాన్, కంబాల హరిబాబు, ప్రజా సంఘాల నాయకులు చంద్రన్న, అశోక్ విద్యార్థులు అంబేద్కర్ కు ఘన నివాళులు అర్పించారు.

## ఎస్సీ బాలుర వసతిగహంలో న్యాయవిజ్ఞాన సదస్సు



పీలేరు, నవంబరు 26 ప్రభాతవార్తః అన్నమయ్య జిల్లా ఎస్ఈబీ అడిషనల్ ఎస్పీ డాక్టర్ రాజ్‌కమల్ ఆదేశాల మేరకు 74వ రాజ్యాంగ ఆమోద దినోత్సవం సందర్భంగా మండల న్యాయ సేవాధికార సంస్థ వారితో కలిసి స్థానిక ఎస్సీ బాలుర వసతిగహం నందు న్యాయవిజ్ఞాన సదస్సు కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులకు మత్తు పదార్థాలు వల్ల కలిగే నష్టాలు, ఆనారోగ్య సమస్యలు వాటికి సంబంధించిన కేసులు, శిక్షలు గురించి అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో ఎస్ఈబీ సీఐ గురుప్రసాద్, ఎస్సై లక్ష్మీనరసయ్య, పారా లీగల్ వలంటీర్సు, గట్టప్ప, రాజమ్మ, వార్డెన్ కుసుమ సిబ్బంది , విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా 74వ రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

పీలేరు, నవంబరు 26 ప్రభాతవార్తః స్థానిక అంబేద్కర్ కూడలిలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం జెండాను ఎగురవేసి 74వ రాజ్యాంగ దినోత్సవ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగావక్తలు మాట్లాడుతూ 1949 నవంబరు 26వ తేదీన రాజ్యాంగం అమలులోకి వచ్చిందన్నారు. రాజ్యంగాన్ని ఆమోదించిన నవంబరు 26వ తేదీన అంబేద్కర్ జ్ఞాపకార్థం రాజ్యాంగ దినోత్సవం జరుపుకునేవారన్నారు. రాజ్యాంగ రూపకల్పనకు రెండు సంవత్సరాల పదకొండు నెలలు 18 రోజులు పట్టిందన్నారు. ఈకార్యక్రమంలో మాలమహానాడు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ధరణ్‌కుమార్, సుభాష్, మల్లికార్జున, బోదేషా, బాస్ నాయకులుకష్ణయ్య, మల్లికార్జున, కిల్లా విజయ్‌కుమార్, రమేష్‌నాయక్, వెంకటరామయ్య, ఎర్రప్ప, సురేంద్ర, రాజమ్మ, గట్టప్ప, రెడ్డెయ్య, సురేంద్ర, మల్లికార్జున మేము సైతం వ్యవస్థాపక అద్యక్షులు షాహినాషా, ద్వారకానాద్, ఆనంద్, నాగేంద్ర, విజయ్‌కుమార్, లోకనాధంరామమూర్తి తదితరులు పాల్గొన్నారు.



## పూర్వ విద్యార్థుల సమావేశం



పీలేరు, నవంబరు 26 ప్రభాతవార్తః వాల్మీకిపురం ఎన్టీఆర్ డిగ్రీ కళాశాలలో 2004- 2007 విద్యాసంవత్సరంలో బీకాం విద్యర్థుల సమావేశం ఆదివారం ఏర్పాటుచేశారు. ఈసమావేశంకు కళాశాల ప్రిన్సిపాల్ జె.కష్ణమూర్తి అధ్యక్షత వహించి కళాశాలలో చదివిన వీరు ఈజ్ఞాపకాలను మర్చిపోకుండా తిరిగి కళాశాలకు పూర్వ విద్యార్థులు విచ్చేసినందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. ఆవిద్యాసంవత్సరంలో కామర్స్ బోధించిన శ్రీనివాసులునాయుడు, ఆర్‌సీ ఉమాశ్రీ, ప్రత్యేక ఆహ్వానితులుగా ఆహ్వానించి వారికి దుశ్శాలువతో పూర్వ విద్యార్తులు సన్మానించడం జరిగిందన్నారు. ఈసందర్భంగా ఆనాటి జ్ఞాపకాలను నెమరువేసుకుని ఆనందాన్ని పొందారు. ఈకార్యక్రమంలో పూర్వ విద్యార్థులు అందరూ చర్చించుకుని మనం చదివిన కళాశాలకు ఏదో ఒక గుర్తుగా సహాయం చేయాలని నిర్ణయం తీసుకోవడం జరిగినందుకు కళాశాల ప్రిన్సిపాల్ వారిని అభినందించారు.

## బాహుదానదిలో పడి వ్యక్తి

కేవి.పల్లె, నవంబరు 26 ప్రభాతవార్తః మండలంలోని తిమ్మాపురం పంచాయతీ వడ్డిపల్లెకు చెందిన పూజారి సురేంద్ర(50) పొలం వద్దకు వెళ్లి వస్తుండగా ప్రమాదవశాత్తు బాహుదానది కాలువలో పడి మతిచెందాడు, గ్రామస్తులు కేవి.పల్లె పోలీసులకు సమాచారం అందించారు. ఎస్సై బాలకష్ణ సంఘటనా స్థలానికి వెళ్లి కేసునమోదుచేసిపోస్టుమార్టం నిమిత్తంమతదేహాన్ని పీలేరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

## భారత రాజ్యాంగ దినోత్సవ శుభాకాంక్షలు

కలికిరి, నవంబరు 26 ప్రభాతవార్తః మండల కేంద్రంలో ఆదివారం మండల అంబేద్కర్ యువజన సంఘం ఎస్సీ ఎంప్లాయిస్ యూనియన్ నాయకుల ఆధ్వర్యంలో 73వ రాజ్యాంగ ఆమోద దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ అతి పెద్ద ప్రజాస్వామ్యమని దేశాన్ని ఒకే తాటిపై నడిపించేరాజ్యాంగమని మన రాజ్యాంగాన్ని ఆమోదించబడి ఇప్పటికి 73 సంవత్సరాలు గడిచిందని రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గారికి నివాళులు అర్పిస్తున్నామన్నారు. ఈకార్యక్రమంలో శ్రీనివాసులు, జయరాం,అగస్తీశ్వర్, అశోక్‌కుమార్, శ్రీనివాసవర్మ, మల్లయ్య, యేసురాజు, రాఘవరెడ్డి, బుజ్జి, రాంబాబు, గోపి తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక, లిక్కర్ మాపియాకు కేరాఫ్‌గా మార్చారు

## - టీడీపీ పోలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి



కడప వైద్యవిభాగం, నవంబరు 26, ప్రభాతవార్త: రాష్ట్రంలో వైసీపీ అధికారంలోకి వచ్చాక ఆ పార్టీ నేతలు మట్టి, ఇసుక, లిక్కర్ మాఫియాకు కడపను కేరాఫ్‌గా మార్చారని టీడీపీ పోలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి తీవ్రస్థాయిలో ఆరోపించారు. చెమ్ముమియాపేట మాజీ సర్పంచ్ పుత్తా వెంకటలక్ష్మీ, వెంకట సుబ్బారెడ్డిలతో పాటు వారి ఆధ్వర్యంలో వైసీపీ నుంచి 50 మంది టీడీపీ పోలిట్ బ్యూరో ఇన్‌ఛార్జి రెడ్డప్పగారి మాధవి సమక్షంలో ఆదివారం టీడీపీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు సీఎం అయితేనే రాష్ట్రంలో అభివృద్ధి జరుగుతుందని పేర్కొన్నారు. వచ్చే ఎన్నికల్లో చంద్రబాబునాయుడు సీఎం కావడం ఖాయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం..



కడప వైద్యవిభాగం, నవంబరు 26, ప్రభాతవార్త: భారత రాజ్యాంగం డా.బీఆర్ అంబేద్కర్ రచించారు. నవంబరు 26వ తేదీన అమలు పరిచిన రోజు అప్పటి నుంచి ప్రతి సంవత్సరం నవంబరు 26న రాజ్యాంగ దినోత్సవాన్ని దేశ ప్రజలందరూ జరుపుకుంటున్నారని కడప తెదేపా నియోజకవర్గ మాజీ ఇన్‌ఛార్జి వి.ఎస్.అమీర్‌బాబు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ఆదివారం అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళి అర్పించి అంబేద్కర్ గొప్పదాన్ని వివరించి ప్రతి ఒక్కరూ ఆయనను ఆదర్శంగా తీసుకోవాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి ఆమూరి బాలదాసు, కడప నగర ఉపాధ్యక్షులు కొండా సుబ్బయ్య, లింగాల శివశంకర్‌రెడ్డి,న్యాయవాదిసీనియర్ నాయకుడు రాయల్ కరీముల్లా, శేషయ్యానాయుడు, నాగేంద్రనాయుడు, జిల్లా యువజన ఉపాధ్యక్షులు రహిమాన్, రమణారెడ్డి, బండారు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఉక్కు సత్యాగ్రహం సినిమాను ఆదరించండి

## - సినిమా హీరో సత్యారెడ్డి



కడప వైద్యవిభాగం, నవంబరు 26, ప్రభాతవార్త: రాష్ట్రాన్ని దేశాన్ని బీజేపీ నాశనం చేస్తోందని ఏపీకి ప్రత్యేక హోదా ఇవ్వకపోగా ఇక్కడ ఎంతో మంది నిరుద్యోగులకు ఉపాధిగా ఉండే విశాఖ ఉక్కును ప్రైవేటీకరణ చేయడం దారుణమని ఉక్కు సత్యాగ్రహ సినిమా హీరో, దర్శకుడు సత్యారెడ్డి అన్నారు. ఆదివారం ఉక్కు సత్యాగ్రహం సినిమా విడుదల కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా ప్రచార బస్సు యాత్రలో నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హీరో, దర్శకుడు, రచయితగా నేను యుద్ధ నౌక గద్దర్‌ను స్ఫూర్తిగా తీసుకొని 52 సినిమాలు చేశానన్నారు. ఈ సినిమాతో 53 అవుతాయని తెలిపారు. ఉక్కు సత్యాగ్రమం సినిమాలో 4 పాటలు గద్దర్ రచించి పాడారని పేర్కొన్నారు. ముఖ్యంగా యువత ఈ సినిమాను ఆకర్శిస్తుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ సినిమాను చూసి ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సినిమా సిబ్బంది రఘునాథ్, ఏసోబు, వెంకటేష్, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## పెద్దిరెడ్డి కుటుంబాన్ని విమర్శించడం తగదు

## మార్కెట్‌కమిటీ ఛైర్మెన్ రజనిసురేంద్ర



ములకలచెరువు, నవంబర్ 26 ప్రభాతవార్త : మంత్రిపెద్దిరెడ్డి కుటుంబంపై జనసేన పార్టీ నాయకులు రాందాస్‌చౌదరి విమర్శించడం తగదని నియోజకవర్గ వైకాపా బిసి నాయకులు, మార్కెట్ కమిటీ ఛైర్మెన్ రజనీ సురేంద్ర అన్నారు. ఆదివారం ములకలచెరువులో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత రెండు రోజులు క్రితం మదనపల్లెలో జరిగిన ఓ సభలో రాందాస్‌చౌదరి పెద్దిరెడ్డి కుటుంబంపై విమర్శించే అర్హత ఆయనకు లేదన్నారు. గతంలో ఏ నాయకుడు చేయలేని విధంగా తంబళ్ళపల్లె, మదనపల్లె, పుంగనూరు నియోజకవర్గాలను పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి ఎంతో అభివృద్ధి చేయడం జరుగుతోందన్నారు. ప్రసిద్ధి చెందిన మల్లయ్యకొండ రోడ్డు నిర్మాణం, మల్లయ్యకొండలోని పలు అలయాలు అభివృద్ధికి కృషి చేస్తున్నారన్నారు. రూ.10వేల కోట్లతో నియోజకవర్గ అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందన్నారు. కురబలకోట మండలానికి చింతపండు పరిశ్రమను తెచ్చిన ఘనత పెద్దిరెడ్డి కుటుంబానికే దక్కుతుందన్నారు. ఇకపై పెద్దిరెడ్డి కుటుంబాన్ని విమర్శించేటప్పుడు నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని ఆయన సూచించారుఈకార్యక్రమంలో బిసి నాయకులు శ్రీరాములు పాల్గొన్నారు.

### భారత రాజ్యాంగంపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలి



మదనపల్లెక్రైం, నవంబర్ 26 ప్రభాతవార్త : బారత రాజ్యాంగంపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని శ్రీ జ్ఞానాంభిక డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ ఆర్.గురుప్రసాద్ పేర్కొన్నారు. రాజ్యాంగాన్ని ఆమోదించిన రోజు దేశవ్యాప్తంగా రాజ్యాంగ దినోత్సవం జరుపుకొంటున్నామని తెలిపారు. రాజ్యాంగంపై అవగాహన పెంచుకుంటే మానవ హక్కుల చట్టాలపై పట్టు సాధించవచ్చు అన్నారు. అనంతరం రాజ్యాంగంపై విద్యార్థులకు నిర్వహించిన పోటీల్లో గెలుపొందిన నవారికి బహుమతులు అందజేశారు.ఈకార్యక్రమంలోప్రిన్సిపాల్ఎస్.రమాదేవి, అధ్యాపకులు పాల్గొన్నారు.

# భారత సైన్యానికి ముడి పదార్థం



మదనపల్లెక్రైం, నవంబర్ 26 ప్రభాతవార్త : స్థానిక బీటి కళాశాలలో ఎన్‌సిసి దినోత్సవం ఘనంగా జరుపుకొన్నారు. ఈ ఎన్‌సిసి దినోత్సవ కార్యక్రమాన్ని చిత్తూరు 35వ బెటాలియన్ పిలుపు మేరకు ఎన్‌సిసి క్యాడెట్లు ఈ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కళాశాలల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ డి.శ్రీనివాసులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్‌సిసి అనేది విద్యార్థులకు శారీరక దారుద్యాన్ని, మానసిక స్థైర్యాన్ని ఇస్తుందని, దేశ సేవ చేసే అవకాశం కల్పిస్తుందని తెలిపారు. భారత సైన్యానికి ఎన్‌సిసి ముడి పదార్థం లాంటిదని ఎన్‌సిసి సర్టిఫికెట్లు కలిగి ఉంటే భారత సైన్యంలో ఉద్యోగం పొంది, దేశ రక్షణలో పాలుపంచుకోవడానికి, దేశ సేవ చేయడానికి సులభంగా అవకాశం దొరుకుతుందని ఆయన పేర్కొన్నారు. మొదట మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఎన్‌సిసి క్యాడెట్లు, సిటిఓ తదితరులు పాల్గొన్నారు.

## నేడు తవళంలో కార్తీకపౌర్ణమి పూజలు

నిమ్మనపల్లె, నవంబర్ 26 ప్రభాతవార్త : నిమ్మనపల్లె మండలం తవళం అటవీప్రాంతంలోని శివాలయంలో సోమవారం కార్తీకమాసం సందర్భంగా పౌర్ణమిపూజలు ఘనంగాజరగనున్న దేవాలయ అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా భక్తాదులు వేలాది మంది శివకృపకు పాత్రులై దీప, దూపలతో దీపాలు వెలిగించనున్నట్లు ఆలయ కమిటీ తెలిపారు. ఎస్ఐ రామక్రిష్ణ ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేశారు. ఆర్టీసి టూ డిపో వారు ప్రత్యేకబస్సులు నడపనున్నారు. భారీ సంఖ్యలో అన్నదానం నిర్వహించనున్నారు.

# ఘనంగా రాజ్యాంగ దినోత్సవ వేడుకలు



రామసముద్రం, నవంబర్ 26 ప్రభాతవార్త : రామసముద్రం మండల కేంద్రంలో అంబేద్కర్ సర్కిల్‌లో ఆదివారం 76వ రాజ్యాంగ దినోత్సవ వేడుకలు మాలమహానాడు అధ్యక్షులు అంబరీష్, భాస్కర్‌ల ఆధ్వర్యంలో జరిగింది. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో దళితులకు, అణగారిన వర్గాలకు స్వేచ్ఛ, స్వాతంత్ర్య, రాజ్యాధికారం వచ్చిన రోజునే అంబేద్కర్‌కు నిజమైన ఘన నివాళులు కాగలదని తెలిపారు. ఈ కార్యక్రమంలో దొడ్డిపల్లె ఆనంద్, డాక్టర్ ప్రకాష్, ఎంపిటిసి రెడ్డప్ప, భాస్కర్, కేశవప, బసప్ప, సోమశేఖర్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఏరిస్ కంపెనీ ఆధ్వర్యంలో రైతులకు అవగాహన సదస్సు




సింహాద్రిపురం, నవంబర్ 26, ప్రభాతవార్త ః సింహాద్రిపురం మండలంలో ఆదివారం చీనీ, అరటి రైతులకు ఏరిస్ కంపెనీ 54వ వార్షికోత్సవం సందర్భంగా అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రిన్సిపల్ సైంటిస్టు శ్రీనివాస్‌రెడ్డి, సింహాద్రిపురం మండల ఏవో శివకుమార్‌రెడ్డి, బనానా రీసెర్చ్ స్టేషన్ హెడ్ నాగేందర్‌రెడ్డి, ఏరిస్ కంపెనీ ఆర్ఎం సురేష్‌కుమార్, కడప సేల్స్ ఆఫీస్ ఎం.శేఖర్‌రెడ్డి తదితరులు కడప సేల్స్ ఆఫీసర్ ఎం.శేఖర్‌రెడ్డితో ఉద్యాన పంటలపై రైతులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేసి క్షేత్రస్థాయిలో వారి సమస్యలను తెలుసుకుని వాటికి సరైన పరిష్కారాన్ని ఇచ్చారు. రైతులకు సూక్ష్మపోషకాల గురించి వివరించారు.

# జగనన్నతోనే సంక్షేమం, అభివృద్ధి



పులివెందుల, నవంబర్ 26, ప్రభాతవార్త ః సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి సాగుతున్నాయని కౌన్సిలరు పార్నపల్లె కిషోర్ అన్నారు. పులివెందులలోని అహోబిళాపురం కాలనీలో ఆదివారం ఏపీకి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా కౌన్సిలరు కిషక్షర్ ఇంటింటికీ వెళ్లి వైకాపా హయంలో అందిన సంక్షేమ పథకాల గురింఇ వివరించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్‌సీపీ నాయకులు, సచివాలయ కన్వీనర్లు ఈశ్వరయ్య, గండి ఆంజనేయులు, గృహ సారథులు, తదితరులు పాల్గొన్నారు.

## దాతల సహకారంతో క్రీడాకారిణికి ఆర్థిక సాయం



కమలాపురం, నవంబరు 26, ప్రభాతవార్త: కమలాపురం పట్టనం నుంచి ప్రపంచ స్కిప్పింగ్ ఛాంపియన్‌షిప్ థాయిలాండ్‌కు ఎంపికైన నిరుపేద కుటుంబానికి చెందిన అమ్మాయి కావెటి భవ్యశ్రీ కామన్‌మెన్ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు మరియు దాతల సహకారంతో కామెన్ మెన్ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులైన రాజారెడ్డి చేతుల మీదుగా కావెటి భవ్యశ్రీ తల్లిదండ్రులకు రూ.16వేలు చెక్కును అందజేశారు. ట్రస్ట్ సభ్యుడు రాజారెడ్డి మాట్లాడుతూ ప్రపంచ స్కిప్పింగ్ ఛాంపియన్‌షిప్ థాయిలాండ్ దేశానికి మన కడప జిల్లాకు, మన కమలాపురం పట్టణం నుంచి ఎంపిక కావడం ముఖ్యంగా క్రీడాభిమానులకు చాలా సంతోషకరమన్నారు. దాతలు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలను క్రీడాకారిణి తల్లిదండ్రులు తెలిపారు. అలాగే మరికొంత ఆర్థిక సాయాం అవసరమని దాతలను కోరుతున్నారు. ఫోన్ పే, గూగుల్ పే జూటూరు విజయ్‌కుమార్ 9160531138 నంబరును సాయం చేయాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో మదర్ థెరిసా సేవా సమితి చారిటబుల్ ట్రస్ట్ జూటూరు విజయ్‌కుమార్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అయ్యప్పస్వామి అంబళంపూజ



రామసముద్రం, నవంబర్ 26 ప్రభాతవార్త: మండలంపరిధిలోనితిరుమలరెడ్డివారిపల్లెలో అయ్యప్పస్వామి అంబళంపూజ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. స్వామికి ప్రత్యేక పలు రకాల పుష్పాలతో అలంకరణ చేశారు. అరటి కొమ్మలతో 18మెట్లు ఏర్పాటు చేసి విద్యుత్ దీపాలంకరణ చేశారు. గురుస్వాములు ఆద్వర్యంలో అయ్యప్ప స్వామి అభిషేకాలు నిర్వహించారు. ఈ పూజకు చుట్టుపక్కల భక్తాదులు పాల్గొన్నారు. ఈ పూజల్లో పాల్గొన్న అయ్యప్ప భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఈకార్యక్రమంలో స్వాములు నరసింహులు, రెడ్డప్ప, మల్లికార్జున, ప్రశాంత్, ప్రతాప్, శ్రీహరి, మోహన్‌కుమార్, శివశంకర్, గౌతం, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

# వికసిత్ భారత్ సంకల్పయాత్ర



కురబలకోట, నవంబర్ 26 ప్రభాతవార్త: కార్యక్రమంలో భాగంగా అంగళ్ళు కనసానివారిపల్లె గ్రామాల్లో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలకు కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు అమలు పరిచిన సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించారు. కేంద్ర పథకాలు అయిన పిఎం ఆవాజయోజన, పిఎం విశ్వకర్మ, ఆయుస్మాన్‌భారత్, పిఎం కిసాన్ నిధి, జనజీవన్ పిఎం పథకం, జీవనజ్యోతి తదితర పథకాల గురించి అవగాహన కల్పించారు. అనంతరం మెడికల్ క్యాంపు నిర్వహించి అక్కడ ప్రజలచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమం మండల ప్రత్యేక అధికారి చంద్రానాయక్ ఆధ్వర్యంలో సర్పంచ్ పోరెడ్డి విశ్వనాథరెడ్డి,ఆర్‌కే క్రిష్ణారెడ్డిల అధ్యక్షతన జరగింది. ఈ కార్యక్రమంలో ఎంపిపి దస్తగిరిసాబ్, వైస్ ఎంపిపి భూదేవి, డిప్యూటి డిఎంహెచ్ఓ లక్ష్మీ, ఎంపిడిఓ దిలీప్‌కుమార్, గ్రామ సెక్రటరీ, శేషగిరికుమార్, చంద్రకళలు పాల్గొన్నారు.

## వికసిత్ భారత్ సంకల్పయాత్ర



రామసముద్రం, నవంబర్ 26 ప్రభాతవార్త: వికసిత్ భారత్ సంకల్పయాత్ర కార్యక్రమంలో భాగంగా చెంబకూరు, కాప్పల్లె పంచాయితీల్లో వికసిత్ భారత్ సంకల్పయాత్రను ఎంపిడిఓ నారాయణస్వానమని అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ప్రజలకు కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు అమలు పరిచిన సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించారు. కేంద్ర పథకాలు అయిన పిఎం ఆవాజయోజన, పిఎం విశ్వకర్మ, ఆయుస్మాన్‌భారత్, పిఎం కిసాన్ నిధి, జనజీవన్ పిఎం పథకం, జీవనజ్యోతి తదితర పథకాల గురించి అవగాహన కల్పించారు. అనంతరం మెడికల్ క్యాంపు నిర్వహించి అక్కడ ప్రజలచే ప్రతిజ్ఞ చేయించారు. కృత్రిమ ఎరువులు వాడకం అలవాటు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఛైర్మెన్ జికెచంద్ర, బిజెపి క్రిష్ణమూర్తి, తిప్పరాజు, విశ్వనాథ్‌రెడ్డి, ఆర్‌బికే క్రిష్ణమూర్తి, నూరుల్లాఖాన్, శీన, శేఖర్, ఉస్మాన్, చంద్ర తదితరులు పాల్గొన్నారు.

## సచివాలయ ఎనర్జి అసిస్టెంట్లు ఉద్యమానికి సిద్ధంకండి

మదనపల్లె, నవంబర్ 26 ప్రభాతవార్త :



సచివాలయ ఎనర్జి అసిస్టెంట్ల సమస్యలపై తలపెట్టిన ఉద్యమకార్యాచరణకు సిద్ధం కావాలని జిల్లా గౌరవ అధ్యక్షులు సాంబశివ, రాష్ట్ర కోశాధికారి సుదీర్‌బాబు, పిలుపునిచ్చారు. ఆదివారం పట్టణంలోని ఎస్టీయూ భవన్‌లో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ ఎంతో ప్రతిష్టాత్మకంగా గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థను తీసుకొచ్చిందన్నారు. 19శాఖల ఉద్యోగుల నుంచి వారిద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తొందన్నారు. వీరిలో ఎనర్జీ అసిస్టెంట్లను విస్మరించి వారిని తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. సచివాలయ అన్ని శాఖల ఉద్యోగుల వలే ఎనర్జి అసిస్టెంట్లను కూడా చూడాలని కోరారు. వారి సమస్యలపై ఉద్యమ కార్యాచరణకు సిద్ధం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీనివాసులు, ముక్తియార్, రెడ్డప్పరెడ్డి, వల్లి తదితరులు పాల్గొన్నారు.

## వెలుగుస్కూల్‌లో అన్నదానం



మదనపల్లె, నవంబర్ 26 ప్రభాతవార్త : రాష్ట్ర పద్మశాలి కార్పోరేషన్ డైరెక్టర్ సురేంద్రనాథ్ సతీమణి శ్రీమతి రెడ్డిలక్ష్మి 17వవర్థంతి సందర్భంగా స్తానిక వెలుగుస్కూల్‌లో చిన్నారులు, వృద్దులకు ఆదివారం భోజన వసతి కల్పించారు. ఈ సందర్భంగా సురేంద్రనాథ్ మాట్లాడుతూ వెలుగుస్కూల్‌కు ఉదయ్‌మోహన్‌రెడ్డి చేస్తున్న సేవలను కొనియాడారు. ప్రతి ఏటా తన సతీమణి వర్ధంతి సందర్భంగా వెలుగుస్కూల్‌లోఅన్నదానంచేయడంఆనవాయితీగాపెట్టుకోవడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో వెలుగుస్కూల్ కార్యదర్శి ఉదయ్‌మోహన్‌రెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వేరుశెనగవామికి నిప్పు రూ.1.50లక్షలు ఆస్థినష్టం



నిమ్మనపల్లె, నవంబర్ 26 ప్రభాతవార్త : నిమ్మనపల్లె పంచాయితీ బుచ్చిరెడ్డిగారిపల్లెకు చెందిన కుర్రా రెడ్డప్ప పొలంలో వేరుశెనగ పంటను ఒడిపి బస్తాలు ఉంచి ఉండగా గుర్తుతెలియని వ్యక్తులు నిప్పు పెట్టడంతో సుమారు రూ.1.50లక్షలు ఆస్థినష్టం సంబవించింది. బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు సంఘటనా స్థలాన్ని రూరల్ సిఐ శివాంజనేయులు పరిశీలించారు. వేరుశెనగ బస్తాలకు నిప్పు పెట్టిన సంఘటన గురించి గ్రామస్థులను అడిగి తెలుసుకొన్నారు. దీనిపై విచారణ చేసి బాధితునికి న్యాయం చేస్తామని తెలిపారు. పాతకక్షలతోనే గ్రామంలోని వారు నిప్పు పెట్టి ఉంటారని తెలిపారు. సంఘటనా స్థలంలో హెడ్‌కానిస్టేబుల్ శివరామక్రిష్ణ, సిబ్బంది ఉన్నారు. వేరుశెనగకు నిప్పుపెట్టిన ఘటనపట్ల గ్రామస్థులు తీవ్ర ఆవేధనకు గురయ్యారు.

## 3న చలో విజయవాడ సదస్స విజయవంతంచేయండి



రామసముద్రం, నవంబర్ 26 ప్రభాతవార్త : గ్రామ, వార్డు సచివాలయాల్లో పనిచేస్తున్న ఏఎన్ఎంల సమస్యల పరిష్కారం కోరుతూ డిసెంబర్ 3న చలో విజయవాడ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఏఐటియుసి నాయకులు సాంబశివ, ఏఎన్ఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లీలావతి తెలిపారు. ఈ మేరకు కరపత్రాలు విడుదల చేశారు. వార్డు, గ్రామ సచివాలయాల్లో పనిచేస్తున్న ఏఎన్ఎంల సమస్యలపై ఈ దస్సు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దీప, సుగుణమ్మ, వసీం, తాజ్, మాధవి, సుకన్య, శ్రీవాణి, జయమ్మ, నిర్మల తదితరులు పాల్గొన్నారు.

## ప్రగతి పథంలో కనసానివారిపల్లె పంచాయితీ



కురబలకోట, నవంబర్ 26 ప్రభాతవార్త : తంబళ్ళపల్లె ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి సహకారంతో నూతనంగా ఏర్పడిన కనసానివారిపల్లె గ్రామంలో వివిధ అభివృద్ధి పనులు చేపట్టినట్లు ఆ గ్రామ సర్పంచ్ ఆర్‌కె.క్రిష్ణారెడ్డి తెలిపారు.నాయునివారిపల్లె తారురోడ్డు నిర్మాణానికి రూ.1.20కోట్లు, సిటిఎం నుంచి బోయపల్లె వరకు తారురోడ్డు నిర్మాణానికి రూ.1.60లక్షలు, కనసానివారనిపల్లెలో గ్రామ సచివాలయ భవనం వెల్‌నెస్‌సెంటర్, ఆర్‌బికే సెంటర్ భవనాలకు కోటి రుపాయలు మంజూరు అయినట్లు ఆయన తెలిపారు. నాయనివారిపల్లెలో డ్రైనేజి సిసిరోడ్డుకు రూ.8లక్షల, బోయపల్లెలో వాటర్‌వర్క్ రూ.20లక్షలు, కొండతూర్పు గ్రామాల్లో సిసిరోడ్లు కాలువ నిర్మాణాలు 10లక్షలుతో నిర్మించినట్లు తెలిపారు. అమూల్ మిల్స్ సెంటర్‌ను నిర్మించినట్లు ఆయన తెలిపారు. అంతేకాకుండా గ్రామంలో అర్హులైన వారికి పించన్లు, పక్కాగృహాలు మంజూరు చేసినట్లు ఆయన తెలిపారు.

## చంద్రమౌళీశ్వర స్వామి ఆలయంలో అభిషేకం



తంబళ్లపల్లె, నవంబరు 26, ప్రభాతవార్త: తంబళ్లపల్లె మండలం కోసువారిపల్లిలో వెలసిన శ్రీచంద్రమౌళ్వీర స్వామి ఆలయంలో ఆదివారం సాయంత్రం కార్తీక మాసం సందర్భంగా స్థానిక మహిళలు ఏక కాలంలో మహా శివునితో పాటు నందీశ్వరునికి అర్చనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కోసువారిపల్లె పంచాయతీలోని మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, PABBATHI M M MADAN KUMAR (OLD NAME), RESIDENT OF 45-150-3-8, BALAJICOLONY,KADAPA (516003),AP, do hereby change my name to PABBATHI MADAN KUMAR ( New Name).Henceforth then I may be called as PABBATHI MADAN KUMAR or P.MADAN KUMAR.

## పుల్లంపేటలో శివపార్వతుల కళ్యాణం

పుల్లంపేట, నవంబరు 26 ప్రభాతవార్త
కార్తీకమాస పౌర్ణమిని పురస్కరించుకుని పుల్లంపేట మండల కేంద్రంలోని శ్రీ పర్వతవర్ధిని శాంతిలింగేశ్వరస్వామి దేవస్థానంలో శివపార్వతుల కళ్యాణాన్ని ఘనంగా భక్తులు నిర్వహించారు. సాయంత్రం ప్రారంభమైన ఈ కళ్యాణం శాస్త్రోక్తంగా వేదపండితుల నడుమ అర్చకులు ఈ కళ్యాణాన్ని ముగించారు. ఈ కార్యక్రమంలో పుల్లంపేట మండల కేంద్రం నుంచే కాకుండా చుట్టుపక్కల ప్రాంతాల నుంచి కూడా విరివిగా పాల్గొని శివపార్వతుల కళ్యాణాన్ని తిలకించారు.

## ఘనంగా ఆర్ఆర్‌పురంలో వీక్షిత్ భారత్ సంకల్పయాత్ర

రైల్వేకోడూరు రూరల్, నవంబరు 26 ప్రభాతవార్త
రైల్వేకోడూరు మండలంలోని రాఘవరాజపురంలో సర్పంచ్ డాక్టర్ నాగలక్ష్మీ ఆధ్వర్యంలో ఘనంగా వీక్షిత్ భారత్ సంకల్పయాత్ర కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్ పలు రకాల ప్రధానమంత్రి చేపట్టిన సంకల్ప పనులను విజయవంతంగా ప్రదర్శించారు. భారతదేశంలో ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేయడంలో ప్రధానమంత్రి నరేంద్రమోడికి సాటిలేరని పాల్గొన్న సిబ్బంది పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు వాకచర్ల సుబ్బారావు, ఎంపిడిఒ జాషువా, ఇఒపిఆర్‌డి నాగార్జున, బుల్లెట్ శివ తదితరులు పాల్గొన్నారు.

## బుడుగుంటపల్లెలో ప్రధానమంత్రి ప్రవేశపెట్టిన పథకాలపై సమీక్ష

రైల్వేకోడూరు రూరల్, నవంబరు 26 ప్రభాతవార్త
రైల్వేకోడూరు నియోజకవర్గంలోని బుడుగుంటపల్లెలో దేశ ప్రధాని నరేంద్రమోడి ప్రవేశపెట్టిన పలు సంక్షేమ పథకాలపై బుడుగుంటపల్లె సర్పంచ్ దార్ల చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు రైతులకు డ్రోన్, గ్యాస్ తదితర సంక్షేమ పథకాలపై ప్రత్యేక కార్యక్రమాన్ని బుడుగుంటపల్లెలో నిర్వహించారు. అదే సందర్భంలో ప్రధానమంత్రి చేపట్టిన సంక్షేమ పథకాలపై ప్రజలు ఎంతో సంతోషంతో ఉన్నారని వారు అన్నారు. ముఖ్యంగా దేశ చరిత్రలో ప్రధానమంత్రి చేపట్టిన ప్రతి సంక్షేమ పథకానికి ఒక ఆదరణ ఉందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దార్ల చంద్రశేఖర్, జడ్‌పిటిసి పాలెంకోట రత్నమ్మ, సూరి, బుడుగుంటపల్లెకు చెందిన ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## రాజంపేటలో ఘనంగా సమరసత సేవా శోభాయాత్ర

రాజంపేట అర్బన్, నవంబరు 26 ప్రభాతవార్త
రాజంపేట పట్టణంలో ఆదివారం హిందూ సమ్మేళనంలో భాగంగా నిర్వహించిన శోభాయాత్ర కాశాయ జెండాలతో సమరసత సేవా సంఘం శోభాయాత్రతో కాశాయ జెండాలు రెపరెపలాడాయి. ప్రత్యేక రథం వెంట, సాధుపుంగవులు, విశ్వహిందు పరిషత్, భజరంగదళ్ కార్యకర్తలు కాశాయ జెండాలతో శోభాయాత్రలో జైశ్రీరాం అంటూ నినదించారు. అనంతరం మునక్కాయలపల్లెలోని ఎన్‌విఆర్ కళ్యాణమండపంలో సమరసతసేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో హిందూ సమ్మేళనం జరిగింది. హిందూ ధర్మ పరిరక్షణ కోసం ప్రతి హిందువు పాటు పడాలని సమ్మేళనంలో పాల్గొన్న హిందూ సమాజ పెద్దలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ బ్రహ్మచారి స్వామి బద్రీనాథ్, ప్రాంత కన్వీనర్ ప్రభాకర్‌రాజు, జోనల్ సహ కన్వీనర్ రెడ్డప్పరావు, జిల్లా కన్వీనర్ శ్రీధర్‌రాజు,రాజంపేట మండల కమిటీ సభ్యులు పాండురంగరాజు, రాజంపేట సమరసత సేవా ఫౌండేషన్ అధ్యక్షులు బీమిశెట్టి సూర్యనారాయణ, గ్రామ సభ్యులు, ఇతర ధార్మిక సంస్థల పెద్దలు, వివిధ రకాల భజన కళాకారులు, వేదపండితులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు దుర్మరణం



రాజంపేట అర్బన్, నవంబరు 26 ప్రభాతవార్త
రాజంపేట - రాయచోటి రోడ్డులో తిరుమల కన్వెన్షన్ సెంటర్ సమీపంలో శనివారం రాత్రి మోటారుబైకుపై వెళుతున్న యువకుడు ప్రమాదవశాత్తు కిందపడి దుర్మరణం చెందాడు. మృతిచెందిన యువకుడు పట్టణంలోని తుమ్మల అగ్రహారంకు చెందిన పవన్‌గా గుర్తించారు. మరో స్నేహితునితో కలిసి బైకుపై వెళుతుండగా ప్రమాం జరిగింది. పవన్ అక్కడికక్కడే మృతిచెందగా ఇంకో యువకుడికి గాయాలయ్యాయి. మన్నూరు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే కొరముట్ల



రైల్వేకోడూరు రూరల్, నవంబరు 26 ప్రభాతవార్త
రైల్వేకోడూరు నియోజకవర్గంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద రైల్వేకోడూరు శాసనసభ్యులు కొరముట్ల శ్రీనివాసులు, అన్నమయ్యజిల్లా వ్యవసాయ సలహామండలి ఛైర్మన్ పంజం సుకుమార్‌రెడ్డి, వైస్ ఎంపిపి రామిరెడ్డి ధ్వజారెడ్డిలు ఘనంగా అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భరతదేశ చరిత్రలో అంబేద్కర్ ప్రవేశపెట్టిన రాజ్యాంగం మరువరానిదని, బడుగు బలహీన వర్గాలకు ఎంతో అభ్యున్నతిని ఇచ్చిన మహోన్నత వ్యక్తి అని వారు పేర్కొన్నారు. 70వ రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి రామిరెడ్డి ధ్వజారెడ్డి, ఉపసర్పంచ్ తోట శివసాయి, జడ్‌పిటి పాలెంకోట రత్నమ్మ, రైల్వేకోడూరు ఎస్ఐ డాక్టర్ నాయక్, వైసిపికి చెందిన ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీని వదిలి టీడీపీ పార్టీలో చేరికలు..



మైదుకూరు నవంబర్ 26, ప్రభాత వార్త,,
మైదుకూరు మండల పరిధిలోని పప్పనపల్లి గ్రామపంచాయతీలో ఓబులవారిపల్లి, పప్పనపల్లి గ్రామాలలోని సుమారు 20 కుటుంబాలు వైసీపీ పార్టీని వదిలి టీడీపీ ఇంచార్జి పుట్టా సుధాకర్ యాదవ్ సమక్షంలో టీడీపీ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారిలో మూలె చంద్రమోహన్ రెడ్డి, పాలూరు నాగిరెడ్డి, జంగా నారాయణరెడ్డి, జంగా వెంకటరామిరెడ్డి, పాలూరు రాజగోపాల్ రెడ్డి, పాలూరు వెంకటశి వారెడ్డి మరియు వారి అనుచరులు ఉన్నారు, ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు భీమయ్య,యూనిట్ఇన్చార్జిలుసి. వెంకటసు బ్బయ్య,జయభారత్‌రెడ్డి,ఇస్మాయిల్, చింతకు ంట బ్రహ్మయ్య, మిల్లు శ్రీను, శివపురం సర్పం చ్ భాస్కర్ రెడ్డి, లక్ష్మీనారాయణరెడ్డి, సలీం బాషా,సత్యంరెడ్డి, దవనం శ్రీను, కిషోర్ తదితర పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### విజయవాడలో 27,28 జరుగు మహాధర్నాను జయప్రదం చేయండి.



మైదుకూరు నవంబర్ 26, ప్రభాత వార్త,
దేశవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక, రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈనెల 27, 28వ తారీకుల్లో విజయవాడ నగరంలోని జింఖానా గ్రౌండ్ లొ జాతీయ కార్మిక సంఘాల ఐక్యవేదిక మరియు రైతు సంఘాల సమన్వయ వేదికల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున మహాధర్నా కార్యక్రమం జరుగుతుందని. ఈ మహా ధర్నాను జయప్రదం చేయాలని కోరుతూ కార్మిక, రైతు సంఘాలు, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి పి. శ్రీరాములు, శివరాం, పీరయ్య, తదితర సిపిఎం నాయకులు కార్యకర్తలు రైతు సంఘం నాయకులు పాల్గొన్నారు.

## 4వ తరగతి ఉద్యోగుల సంఘం ఎన్నిక



బద్వేలు, నవంబర్26ప్రభాతవార్త : పంచాయతీరాజ్ 4వ తరగతి ఉద్యోగుల సంఘం, బద్వేలు సమితి ఎన్నికలు ఆదివారం బద్వేలులో నిర్వహించారు ఇందులో కడపజిల్లా నాలుగవ తరగతి ఉద్యోగుల అధ్యక్షునిగా నాగదాసరి రాజేష్ ప్రభుకుమార్, జిల్లా కార్యదర్శి సగలి ప్రసాద్‌ల ఆధ్వర్యంలో ఈ ఎన్నిక నిర్వహించారు. ఈ ఎన్నికలలో బద్వేలు సమితి అధ్యక్షునిగా షేక్ ఆరిఫ్, ఉపాధ్యక్షునిగా విద్యాసాగర్, అసోసియేట్ అధ్యక్షునిగా సునీత, కార్యదర్శిగా వెంకటరమణ, సహాయ
కార్యదర్శిగా జీవన్ తేజ, కోశాధికారిగా చంద్రశేఖర్, కో ఆప్షన్ మెంబర్‌గా చెన్నమ్మ, లు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు తెలిపారు.

# కమనీయం జ్వాలాతోరణం



ప్రొద్దుటూరు అర్బన్, నవంబర్ 26, ప్రభాతవార్త :
కార్తీక పౌర్ణమి సందర్భంగా ప్రొద్దుటూరు శైవాలయాలలోజ్వాలాతోరణం మహోత్సవాన్ని నిర్వహించారు. అగస్త్యేశ్వరాలయంలోపట్టణ నడిబొడ్డున అగస్త్యే మహామునిచే ప్రతిష్ఠితమైన అగస్త్యేశ్వరాలయంలో మూలవిరాట్టులైన అగస్త్యేశ్వరునికి, రాజరాజేశ్వరీ దేవికి ఆదివారం కార్తీక పౌర్ణమిసందర్భంగావిశేషంగా పుష్పాలంకరణ, పూజలు, మహాన్యాస ఏకాదశ రుద్రాభిషేకం, అలంకరణ, అర్చన హారతులు నిర్వహించి, సాయంత్రం జ్వాలా తోరణం నిర్వహించారు.
ముక్తి రామలింగేశ్వర స్వామి ఆలయంలో పెన్నానది తీరాన సాక్షాత్తు శ్రీరామచంద్రునిచే ప్రతిష్ఠితమైనశ్రీ రాజరాజేశ్వరి సమేత శ్రీముక్తి రామలింగేశ్వర స్వామి దేవస్థానము మరియు శ్రీ కాశి అన్నపూర్ణాదేవి సమేత శ్రీ హనుమత్ లింగేశ్వర స్వామి దేవస్థానం నందు కార్తీక పౌర్ణమి సందర్భంగా ఆదివారం ఉదయము మూల విరాట్ కు విశేషంగా అభిషేకాలు మరియు హెూమాలు, మధ్యాహ్నం బ్రాహ్మణ సమారాధన మరియు దేవస్థానము చేసిన భక్తులకు అన్న ప్రసాదం, సాయంత్రం 6 గంటలకు శ్రీ హనుమత్ లింగేశ్వర స్వామి దేవస్థానంలో జ్వాలా తోరణం మరియు రాత్రి 8 గంటలకు శ్రీ ముక్తి రామలింగేశ్వర స్వామి జ్వాలా తోరణం నిర్వహించారు. సాయంత్రము మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని దీపాలు వెలిగించి కుంకుమార్చన పాల్గొన్నారు. ఈరోజు శ్రీ వీరభద్ర స్వామి ప్రత్యేక అలంకరణలో స్వామివారు దర్శనమిచ్చారు. రాత్రి 8 గంటల నుండి మంగళ వాయిద్యాలు నడుమున గ్రామోత్సవము వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ పల్లెటి శంకర్ రెడ్డి, కార్యనిర్వహణా అధికారి బివి నర్సయ్య, ధర్మకర్తల మండల సభ్యులు మరియు రామేశ్వరం గ్రామ పెద్దలు మరియు పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు.
సత్యనారాయణ స్వామి ఆలయంలో పట్టణంలోని వైఎంఆర్ కాలనీలోని సత్యనారాయణ స్వామి దేవాలయ సముదాయంలోని శ్రీ పంచాయతన కాశీ విశ్వేశ్వర స్వామి వారికి ఆదివారం కార్తీక పౌర్ణమి సందర్భంగా విశేషంగా పుష్పాలంకరణ, పూజలు, మహాన్యాస ఏకాదశ రుద్రాభిషేకం, అలంకరణ, అర్చనహారతులునిర్వహించి, సాయంత్రం జ్వాలా తోరణం నిర్వహించారు.

## బ్యాటరీ రంగంలో పేరుగాంచిన అమరాన్



కడప వైద్యవిభాగం, నవంబరు 26, ప్రభాతవార్త: అమరాన్ బ్యాటరీ రంగంలోనే కాక లూబ్రికెంట్స్ రంగంలో కూడా తనదైన ముద్ర వేసుకొని అమరాన్ లూబ్రికెంట్స్ పలు రకాల కొత్త ఉత్పాదనలు మార్కెట్‌లోకి తీసుకొని వచ్చిందని అమరాన్ ఇండియా హెడ్ అర్మీడ్ కోడక్ ప్రొడక్ట్ మేనేజర్ మనీష్ తులి తెలిపారు. ఆదివారం నగరంలోని ఆదిత్య సమావేశ మందిరంలో బ్యాటరీ కంపెనీ సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ అమరాన్ లూక్రీం పేరుతో పలు రకాల కొత్త ఉత్పాదనలు మార్కెట్‌లోకి వచ్చాయని తెలిపారు. బ్యాటరీలలో రారాజుగా అమరాన్ నిలిచిందని నాణ్యతను, మన్నికను వివరించారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ శ్రీనివాస్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు

పులివెందుల రూరల్, నవంబర్ 26, ప్రభాతవార్త ః పులివెందులలోని శిల్పారామంలో ఆదివారం సాయంత్రం వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాల్లో



భాగంగా నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. మదనపల్లెకు చెందిన శ్రీసూర్య డ్యాన్స్ అకాడమీ శిష్య బృందంచే జానపద, వెస్ట్రన్ నృత్య ప్రదర్శనలు నిర్వహించారు. అదివో అల్లదివో శ్రీహరి వాసము, ఓం మహాప్రాణదీపం, తదితర పాటలకునృత్యప్రదర్శనలుఎంతగానో ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో నృత్య శిక్షకుడు సూర్యకుమార్, పరిపాలనాధికారి సుధాకర్, సిన్మా హీరో పులివెందుల మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## అరవీడు శివాలయంలో కార్తీక పౌర్ణమి పూజలు

గాలివీడు, నవంబర్ 26(ప్రభాతవార్త):



మండలంలోని అరవీడు గ్రామంలో కుషావతీ నదీతీరాన వెలసిన శ్రీ వీరాంజనేయస్వామి సహిత ఉమామహేశ్వరస్వామి దేవస్థానము నందు ఆదివారం సాయంత్రం 6 గంటలకు ఆకాశ దీపం సహస్ర దీపాలంకరణ జ్వాలాతోరణం తీర్థప్రసాద వినియోగం కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. చుట్టుపక్కల గ్రామాల ప్రజలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రధాన అర్చకులు వేదపండితులు నాగఫణికిశోర్‌శర్మ ఆధ్వర్యంలో కార్తీక పౌర్ణమి పూజలు నిర్వహించారు. భక్తులు పాల్గొని తీర్థప్రసాదములు స్వీకరించి భగవంతుని కృపకు పాత్రులు కాగలరని కోరారు.

## రాణి తిరుమలదేవి డిగ్రీ కాలేజీలో ఘనంగా రాజ్యాంగ దినోత్సవం

ప్రొద్దుటూరు అర్బన్, నవంబరు 26 ప్రభాతవార్త: మన దేశ విభిన్న సంస్కృతులను దృష్టిలో ఉంచుకొని నిర్మించిన రాజ్యాంగాన్ని గౌరవించాలని కరస్పాండెంట్ తరుణేంద్ర శేఖర్, ప్రిన్సిపల్ తమటం చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. ఆదివారం రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా స్థానిక మైదుకూరు రోడ్డు లోని రాణీ తిరుమల దేవి డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాలలో రాజ్యాంగ దినోత్సవంపై సదస్సు నిర్వహించారు. విద్యార్థులకు భారత రాజ్యాంగంపై అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ యూనిట్ అధికారి, ఇంచార్జి ప్రిన్సిపల్ ఎస్. వెంకటేశ్వర రెడ్డి, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులపై వేధింపులు ఆపరా !

-ఫ్యాప్టో కడప జిల్లా చైర్మన్ మాదన విజయ కుమార్ నిలదీత.



బద్వేల్ అర్బన్ నవంబర్ 25 : ప్రభాత వార్త : ఉపాధ్యాయులను నిరంతరం ఏదో ఒక రకంగా వేధించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం మరియు విద్యాశాఖాధికారుల వైఖరి కొనసాతున్నదని ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య (ఫ్యాప్టో) కడప జిల్లా చైర్మన్ మాదన విజయకుమార్ ఆరోపించారు. ఆదివారం సాయంత్రం బద్వేల్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా మాదన విజయ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఉపాధ్యాయులను వేధించడమే లక్ష్యంగా పాలన సాగుతున్నదని ఆరోపించారు. మెరుగైన పిఆర్సీ సాధన కోసం, సిపిఎస్ రద్దు కోసం గతంలో ఉపాధ్యాయులు ఉద్యమించారనే కక్షతో ఉపాధ్యాయులను వేధించడం నిత్య కృత్యమైందన్నారు. అలాకాకుండా ఉపాధ్యాయులను వేధించడమే లక్ష్యంగా కొనసాగితే ఈ ప్రభుత్వం భారీ మూల్యం చెల్లించక తప్పదని ఆయన హెచ్చరించారు.

## భావిభారత పౌరులారా రాజ్యాంగాన్ని కాపాడుకుందాం

### బి బార్ అసోసియేషన్ అధ్యక్షులు పివిఎన్ ప్రసాద్



బద్వేల్ అర్బన్ నవంబర్ 25 : ప్రభాత వార్త : 75వ రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని బద్వేల్ పట్టణంలో ప్రజాసంఘాల ఐక్యవేదికఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగిందిఅనంతరం రత్నం ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో రాజ్యాంగ దినోత్సవ సభను రత్నం పాఠశాల కరస్పాండెంట్ టి రత్నం వారి అధ్యక్షతన ప్రముఖ బార్ అసోసియేషన్ అధ్యక్షులు సీనియర్ న్యాయవాది పి వి య న్ ప్రసాద్ ముఖ్యఅతిథిగా ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు ఈ కార్యక్రమంలో పులి ఆశయ సాధన సమితి నాయకులు ఎంఆర్పిఎస్ నాయకులు ప్రసాద్ గారు ప్రజల పోరాట సమితి నాయకులు మౌలాలి నరసింహులు కేశవ ఏసోబు అలాగే ప్రజా సంఘాల నాయకులు వినయ్ తదితరులు పాల్గొన్నారు

## మానసిక వికాసం దేహదారుఢ్యంకోసం క్రీడలు అవసరం




### ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి

పొద్దుటూరు నవంబర్ 26 ప్రభాతవార్త
దేహదారుర్యం మానసిక వికాసం ఆత్మ రక్షణ కొరకు యువత విద్యార్థుల కు క్రీడలు ఎంతో అవసరమని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు ఆదివారం స్థానిక జార్జ్ కారొనేషన్ క్లబ్ లో జె కేడి సుహేల్ ఆధ్వర్యంలో నిర్వహించిన జెకేడి కుంగ్ ఫు కరాటే ఛాంపియన్షిప్ 2023 పోటీలలో ప్రతిభ సాధించిన వారికి ఆయన బహుమతులు అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇలాంటి క్రీడలు నిర్వహించడం సంతోషకరమన్నారు. ప్రస్తుత సమాజంలో విద్యతోపాటు క్రీడలు న్యాయం వైపు అడుగులు వేస్తూ చక్కటి భవిష్యత్తుకు బంగారు బాట వేసుకోవాలని ఆయన సూచించారు మానసిక వికాసం కొరకు యువత విద్యార్థులు ఇలాంటి క్రీడల పట్ల ఆసక్తిని పెంపొందించుకోవాలని సూచించారు. కుంగ్ ఫూ కరాటే విజేతలకు తన చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేయడం తనకు ఎంతో ఆనందం ఇచ్చిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కుంగ్ ఫూ కరాటే మాస్టర్ సుహేల్ కౌన్సిలర్ కమల్ భాష మరియు క్రీడాకారులు విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఘనంగా భారత రాజ్యాంగ అమలు దినోత్సవ వేడుకలు



ప్రొద్దుటూరు నవంబర్ 26 ప్రభాతవార్త
ప్రజల జీవన విధానం అభివృద్ధిని సాధించేందుకు ఎంతో మేధాశక్తితో బాబా సాహెబ్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం అమలు చేసిన దినోత్సవం సందర్భంగా స్థానిక పాత బస్టాండ్ సమీపంలోని అంబేద్కర్ విగ్రహానికి ఆయన పూలమాలలు వేసి ఆదివారం ఘనంగా నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి సుధాకర్ మాదిగ జాతీయ మాల మహానాడు కోసం మనోహర్ కౌన్సిలర్ కమాల్ భాష తదితరులు పాల్గొన్నారు.

## మృత్యుంజయ ఆలయంలో లక్షదీపోత్సవం



బద్వేలు అర్బన్, నవంబర్26 ప్రభాతవార్త : కార్తీ క పౌర్ణమి సందర్భంగా పట్టణంలోని తెలుగుగంగ కాలనీ , దత్త సాయి ఆలయ పై భాగంలో వెలసిన శ్రీ మృత్యుంజయ ఆలయం నందు విశేష సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకుని కార్తీక దీపాలు వెలిగించారు. ఆలయానికి వచ్చిన భక్తులకు ఆలయ కమిటీ నిర్వాహకులు వల్లెల విజయ్‌కుమార్‌రెడ్డి, సతీమణి వసుందర , పూర్ణలక్ష్మి స్వామివారిని దర్శించుకునేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.ఆదివారం రాత్రి శివాలయాలలో దీపాలతో కాంతిని నింపారు. ఏ శివాలయం చూసినా భక్తులతో కిటకిటలాడింది. వ. అలాగే శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి ఆలయంతో పాటు పలు ఆలయాలలో కార్తీకమాస పౌర్ణమి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## భారత రాజ్యాంగాన్ని కాపాడు కోవడమే నిజమైన దేశభక్తి

### - బహుజన సమాజ్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి నుసిమి గౌస్‌పీర్



బద్వేలు అర్బన్, నవంబరు 26 ప్రభాతవార్త : భారత రాజ్యాంగం ప్రపంచ దేశాలలోకెల్లా మహోన్నతమైనదని, ఆదివారం అంబేద్కర్ విగ్రహానికి పలువురు ప్రజాసంఘాల నాయకులతో కలిసి పాలాభిషేకం చేసి ఘన నివాళులర్పించారు. అనంతరం పోరుమామిళ్లలోని విజన్ కోచింగ్ సెంటర్ ప్రాంగణంలో బహుజన రాజ్యాంగ చైతన్య సభ కరపత్రాలు విడుదల చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాధాకృష్ణుల పూజలు



ఓబులవారిపల్లె, నవంబరు 26, ప్రభాతవార్త: అన్నమయ్య జిల్లా రైల్వేకోడూరు నియోజకవర్గం మాధవరం పోడు గ్రామంలో కార్తీక దామోదర మాసాన్ని పురస్కరించుకొని చిరపు రాజు మనీ రాజు ఆధ్వర్యంలో వైకుంఠ చతుర్ధశి సందర్భంగా తిరుపతి నుంచి విచ్చేసిన ఇస్కాన్ టెంపుల్ సభ్యులైన పూజారులతో రాధాకృష్ణుల పూజలు, భజనలు ప్రార్థనలు చేయడం జరిగింది. మాధవరం పోడు గ్రామంలో ఇంటింటా తిరిగి హిందూ ధర్మం గురించి, సనాతన ధర్మ విశిష్టతను గురించి వివరించారు. ప్రతి వీధిలో భజనలతో రాధాకృష్ణుల పాటలు ఆలపించారు.కార్తీక దామోదర మాసం పురస్కరించుకొని పెద్దఎత్తున భక్తులందరూ పాల్గొని భక్తిశ్రద్ధలతో పూజలో పాల్గొని పూజని దిగ్విజయంగా పూర్తి చేశారు

## పూలమాలలు వేసి నివాళులర్పించిన నాయకులు



ఓబులవారిపల్లె, నవంబరు 26, ప్రభాతవార్త: ఓబులవారిపల్లె మండలం చిన్నఓరంపాడు పంచాయతీలో ఉన్న భారత రాజ్యాంగ నిర్మాత డా.బీఆర్ అంబేద్కర్ చిత్రప టానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఆదివారం భారత రాజ్యాంగం ఆమోద సభ దినోత్సవం సందర్భంగా దళిత నాయకులు,జర్నలిస్టులుపూలమాలలువేసి అంబే ద్కర్‌కు నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో దళిత నాయకులు డా.సుబ్ర మణ్యం, దుర్గారెడ్డి, ఈశ్వరయ్య, పాత్రికేయులు తదితరులు పాల్గొన్నారు.

## భారతరత్న డా.బీఆర్ అంబేద్కర్ స్ఫూర్తితో సుపరిపాలన అందిస్తున్న జగన్ సర్కార్



కడప కార్పొరేషన్, నవంబరు 26, ప్రభాతవార్త: భారతరత్న డా.బీఆర్ అంబేద్కర్‌రాసిన రాజ్యాంగం ప్రపంచంలోనే అతిపెద్దభారతరాజ్యాంగం. ఈ సందర్భంగా వైకాపా నేత నాగరాజు మాట్లాడుతూ భారత రాజ్యాంగం చేతితో రాసిన అతిపెద్ద రాజ్యాంగమని 2 సంవత్సరాలు, 11 నెలలు, 18 రోజులు పట్టిందన్నారు. సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి డా.బీఆర్ అంబేద్కర్ స్ఫూర్తితో రాష్ట్ర ప్రజలకు సుపరిపాలన అందిస్తున్నారని కొనియాడారు. అర్హులైన వారికి సంక్షేమ ఫలాలు అందిస్తున్నారని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు మేలు చేస్తున్నారని గుర్తించారు.

## ప్రపంచ దేశాలకు భారత రాజ్యాంగం ఆదర్శం

### - ఎంఆర్‌పీఎస్ కో కన్వీనర్ రామాంజనేయులు



రాయచోటి రూరల్, నవంబరు 26, ప్రభాతవార్త: రాయచోటి తహసీల్దారు కార్యాలయ సమీపంలో ఉన్న డా.బాబాసాహెబ్ అంబేద్కర్ ఫ్లెక్సీకి ఆదివారం పూలమాలలు వేసి ఆయన గొప్పదనాన్ని, కీర్తిని 74వ భారత రాజ్యాంగ దినోత్సవ శుభాకాంక్షలను ప్రజా సంఘాలు తెలిపాయి. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కోకన్వీనర్ రామాంజనేయులు, భారతీయ అంబేద్కర్ సేన ప్రధాన కార్యదర్శి తాతయ్య, బీసీ నాయకులు కృష్ణయ్య, పలు కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## చెన్నకేశవ స్వామి గుడిలో కార్తీక మాస ఆకాశదీపం వెలుగు



బి.కొత్తకోట, నవంబరు 26, ప్రభాతవార్త: బి.కొత్తకోట నగర పంచాయతీలోని చెన్నకేశవ స్వామి ఆలయంలో ఆదివారం కార్తీకమాస ఆకాశదీపం వెలుగు జిగేలుమంది. కార్తీక మాసం సందర్భంగా జ్వాలా తోరణం కార్యక్రమం వందలాది మంది భక్తులను పరవశింపజేసింది. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు జ్వాలా తోరణం విశేషాలను భక్తులకు విశదీకరించారు. పవిత్రమైన కార్తీక పౌర్ణమి రోజున జరిగే జ్వాలా తోరణం దర్శనం చేస్తే సర్వపాపాలు తొలగుతాయని జ్వాలా తోరణం భస్మం ధరిస్తే భూతప్రేత పిశాచ పీడలు తొలగుతాయని బోధించారు.

## అభినందన సభ..




దువ్వూరు, నవంబరు 26, ప్రభాతవార్త: మండల పరిధిలోని గుడిపాడు వాసి ప్రముఖ మానసిక వైద్యులు ఇండ్ల రామసుబ్బారెడ్డికి ఆదివారం గుడిపాడు గ్రామంలో అభినందన సభ ఏర్పాటు చేశారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం డా.ఇండ్ల రామసుబ్బారెడ్డికి వైఎస్ఆర్ లైఫ్‌టైం అచీవ్‌మెంట్ అవార్డు ఇచ్చినందున గుడిపాడు వాసి అయినందున గ్రామస్థులు అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ సభలో ఎమ్మెల్యే రఘురామిరెడ్డి, తెదేపా మైదుకూరు ఇన్‌ఛార్జి పుట్టా సుధాకర్ యాదవ్, ఆప్కాబ్ ఛైర్‌పర్సన్ ఝాన్సి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అన్ని పార్టీల నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.